TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

Peoplesmotivation Peoplesmotivation

సంపుటి - 1 | సంచిక 96 | గురువారం 07 మార్చి 2024 | ఎడిటర్ : ఎం. రమేష్ | పేజీలు 08 | వెల రూ. 5.00/-

## అమేథీ నుంచే రాహుల్ పోటీ

- మరోమారు స్మృతి ఇరానీతో ఢీ
- జిల్లా కాంగ్రెస్ స్పష్టీకరణ

2

## రామేశ్వరం కేఫ్ పేలుడు కేసు

**నిందితుడి ఆచూకీ చెబితే 10 లక్షల రివార్డు**

**బెంగళూరు,మార్చి6(పీపుల్స్ మోటివేషన్) :**

బెంగళూరు రామేశ్వరం కెఫే బాంబు పేలుడు కేసులో ఎన్ఐఏ దర్యాప్తును వేగవంతం చేసింది. ఇందులోభాగంగా బుధవారం కీలక ప్రకటన చేసింది. నిందితుడి ఫొటోను విడుదల చేసిన అధికారులు.. అతడి ఆచూకీ చెప్పిన వారికి రూ.10 లక్షల నగదు రివార్డును ప్రకటించింది. ఈమేరకు జాతీయ దర్యాప్తు సంస్థ అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. సమాచారం చెప్పిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చింది. మార్చి 1న బెంగళూరులోని రామేశ్వరం కెఫేలో పేలుడు ఘటన యావత్ దేశాన్ని కలవరపెట్టిన విషయం తెలిసిందే. ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏకు అప్పగిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో నిందితుడు ఆర్‌డీఎక్స్ ఉపయోగించ చాడని నిపుణులు గుర్తించారు. నిందితుడు ఏ మార్గంలో కెఫేలోకి వచ్చాడు? బాంబు అమర్చిన తర్వాత ఎలా వెళ్లాడు? అనే అంశంపై సీసీటీవీ దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కెఫేలో అనుమానాస్పదంగా తిరుగుతూ రవ్వ ఇడ్లీ తిని తన చేతిలోని పేలుడు పదార్థాలున్న సంచిని అక్కడపెట్టి హడావుడిగా వెళ్లిన నిందితుడి సీసీ కెమెరా చిత్రాలను పోలీసులు విడుదల చేశారు. ఇందుకోసం ఐదు కిలోమీటర్ల పరిధిలోని 300 సీసీ కెమెరాల చిత్రాలను విశ్లేషించారు. తెల్లటోపీ ధరించిన వ్యక్తి నోటికి మాస్కు కట్టుకుని నల్లబూట్లు, అదే రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు గుర్తించారు. టైమర్ బాంబు సంచి ఉంచే వేళ చేతికి గ్లవ్స్ ధరించి ఉన్నట్లుగా గుర్తించారు. వైట్‌ఫీల్డ్ కుందేనహల్లి మధ్య బీఎంటీసీ బస్సులో ప్రయాణించి సీఎంఆర్‌టీ బస్టాప్‌లో దిగి కెఫేకు వచ్చాడని తేలింది.

# వెలిగొండ ప్రాజెక్ట్ జాతికి అంకితం

**ప్రాజెక్టుతో దశాబ్దాల కల నెరవేరింది**

**30 మండలాల్లో 15.25 లక్షల మందికి తాగునీరు**

**టెన్నల్‌తో ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాలకు ప్రయోజనం**

**నాలుగు లక్షల 47వేల ఎకరాలకు సాగునీరు**

**ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిఎం జగన్**




2

**ఒంగోలు,మార్చి6(పీపుల్స్ మోటివేషన్):**

వెలిగొండ ప్రాజెక్టుతో దశాబ్దాల కల నెరవేరిందని, టన్నెల్‌లో ప్రయాణించినప్పుడు సంతోషంగా అనిపించిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన వెలిగొండ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూ, అద్భుతమైన ప్రాజెక్ట్ పూర్తి చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. వెలిగొండ ప్రాజెక్టుతో దశాబ్దాల కల నెరవేరిందని, టన్నెల్‌లో ప్రయాణించినప్పుడు సంతోషంగా అనిపించిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మహానేత వైఎస్సార్ వెలిగొండ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేశారు. ఆయన కుమారుడిగా ఈ ప్రాజెక్ట్‌ను నేనే పూర్తి చేయడం గర్వంగా ఉంది.

# పవన్ కళ్యాణ్, చంద్రబాబుల భేటీ

**ఉమ్మడి అంశాలపై ఇరు నేతల చర్చలు**

**చంద్రబాబును కలుసుకున్న పలువురు టిడిపి నేతలు**

**అమరావతి,మార్చి6(పీపుల్స్ మోటివేషన్):**

టీడీపీ అధినేత చంద్రబాబు , జనసేన అధినేత పవన్ కల్యాణ్ ల మధ్య భేటీ ముగిసింది. వీరిద్దరి మధ్య ముఖ్యంగా మూడు అంశాలపై గంటన్నర పాటు చర్చలు జరిగాయి. ఎన్డీఏ లో చేరిక, బీజేపీ తో సీట్ల సర్దుబాటు, ఢిల్లీ పర్యటనపై ప్రధానంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో జనసేనకు ఇచ్చిన సీట్లు, రెండు పార్టీల మధ్య సమన్వయం వంటి అంశాలపై కూడా చర్చలు జరిగాయని సమాచారం. సమన్వయం కోసం ఒక కమిటీ వేస్తే ఎలా ఉంటుందనే అంశంపై కూడా చర్చలు జరుగు తున్నాయి. బీజేపీతో సీట్ల సర్దుబాటుపై చర్చల తరువాత మొత్తం సీట్లను ఒకేసారి ప్రకటించాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. మూడవ ఉమ్మడి సభ ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై కూడా సమాలోచనలు జరుగుతున్నాయి. ఉమ్మడి మేనిఫెస్టో వెంటనే సిద్ధం చేసి విడుదల చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ క్రమంలోనే చంద్రబాబు ఢిల్లీకి వెళ్లనున్నారు. మరోవైపు టీడీపీ అధినేత చంద్రబాబు వద్దకు ఆశావహులు క్యూ కట్టారు. రెండో జాబితా సిద్ధమవుతోందన్న వార్తల నడుమ తీవ్ర ఉత్కంఠ నడుస్తోంది. ఈ క్రమంలోనే ఆశావహులంతా చంద్రబాబు నివాసానికి వెళ్లి ఆయన్ను కలుస్తున్నారు. చంద్రబాబు నివాసానికి కళా వెంకట్రావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, గుమ్మనూరు జయరాం. గౌతు శివాజీ, బండారు అప్పలనాయుడు వచ్చి ఆయన్ను కలిశారు. కళా వెంకట్రావు ఎచ్చెర్ల స్థానాన్ని ఆశిస్తున్నారు. సర్వేపల్లి నుంచి సోమిరెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. కళా వెంకట్రావు, సోమిరెడ్డికి ఇప్పటి వరకూ క్లారిటీ అయితే రాలేదు. ఇక గౌతు శివాజీ కుమార్తె గౌతు శిరీష వచ్చేసి పలాస టికెట్ ఆశిస్తున్నారు. బండారు సత్యనారాయణ మూర్తి పెందుర్తి టికెట్ ఆశిస్తున్నారు. రామ్మోహనాయుడు వెంట చంద్రబాబు నివాసానికి బండారు అప్పలనాయుడు వచ్చారు. గుమ్మనూరు జయరాం.. గుంతకల్లు స్థానం ఆశిస్తున్నారు. గుమ్మనూరుకు వ్యతిరేకంగా గుంతకల్లులో టీడీపీ కేడర్ ఆందోళన నిర్వహిస్తోంది. రెండో విడత అభ్యర్థుల జాబితాలో తమ పేర్లు ఉంటాయని కళా వెంకట్రావు, గుమ్మనూరు ఆశిస్తున్నారు.



## ఎన్నికల తరువాత.. షర్మిల పరిస్థితి ఏమిటి?

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులయ్యాక, తెలంగాణ కోడలి అవతారం నుంచి వైఎస్ కూతురి అవతారంలోకి మారారు వైఎస్ షర్మిల. కాంగ్రెస్ నేతగా కన్నా, జగనన్న సోదరిగా ఎక్కువ ప్రసంగాలు ఇస్తున్నారు. కుటుంబ గొడవలు అన్నీ రోడ్డు మీదకు తెచ్చారు. జనాలకు క్లారిటీ షర్మిలనే ఇచ్చారు. ఆస్తి గొడవల నేపథ్యంలో అన్న చెల్లెలు చెరో వైపు వున్నారని. కానీ ఇక్కడ ఆడబిడ్డ అయినా కూడా షర్మిలకు ఎందుకో రావాల్సిన సింపతీ రావడం లేదు. బహుశా ఆమె తనంతట తాను జనాల్లోకి వచ్చి, రాజకీయాలు మాట్లాడకుండా, అన్న తనకు అన్యాయం చేసారు అని మొరపెట్టుకుని వుంటే అది వేరేగా వుండేది.జగన్ ను జైల్లో పెట్టిన కాంగ్రెస్ లో చేరి, అన్న పాలన మీద రాళ్లేయడం వల్ల షర్మిల అనుకున్న లక్ష్యాన్ని చేరలేకపోతున్నారు. మొదటి మూడు రోజుల్లో జరిగిన హడావుడి రాను రాను పర్సనల్ గొడవగా మారిపోయింది. షర్మిల స్పీచ్ లు జనాలు తప్పట్లు కొట్టడంతో సరిపోతోంది. ఒక్క నాయకుడు షర్మిలను నమ్ముకుని కాంగ్రెస్ లో చేరింది లేదు. వైకాపా వదిలితే తేదేపాలో చేరుతున్నారు, భాజపాలో చేరుతున్నారు తప్ప కాంగ్రెస్ లో కాదు. సరే ఎన్నికలు వస్తాయి. షర్మిలను తోడు తీసుకుని చంద్రబాబు యుద్ధం చేసి జగన్ మీద గెలవచ్చు. గెలవక పోవచ్చు. గెలవకపోతే ఇక కాంగ్రెస్ పార్టీ అనేది మళ్లీ జనాలు మరిచిపోతారు. షర్మిల రాకముందు ఎలా వుందో అలా అయిపోతుంది. అప్పుడు షర్మిల పరిస్థితి ఏమిటి? లేదూ చంద్రబాబు గెలిచారు అనుకుందాం.

## టీడీపీకి బీసీలు ఎప్పుడో దూరమయ్యారు: కొడాలి నాని

**గుడివాడ,మార్చి6(పీపుల్స్ మోటివేషన్) :**

టిడిపికి బీసీలు ఎప్పుడో దూరమైపోయారన్నారు గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని. చంద్రబాబు సామాజిక వర్గం, ఆయన కోటరీకే టిడిపిలో ప్రాధాన్యత ఉంటుందని విమర్శించారు. అన్ని విభాగాల్లో బీసీలకు 50శాతం పదవులు ఇస్తున్న ఘనత సీఎం జగన్‌దేనన్నారు. చంద్రబాబు సీట్లు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. దానికి నిదర్శనం గుడివాడే అన్నారు. పార్టీ కోసం పని చేసే వారిని కాకుండా 150 కోట్లకు గుడివాడ సీటును ఎన్నారైకు అమ్ముకున్నారని ఆరోపించారు. అమెరికా ఎన్ఆర్ఐకు గుడివాడ ప్రజలు బుద్ధి చెబుతారని వార్నింగ్ ఇచ్చారు. ఎంపీ పదవి కోసమే పురందేశ్వరి ఆరాట పడుతున్నారని కామెంట్ చేశారు. జగన్ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు అప్పులు చేస్తుందని పురందేశ్వరి బాధపడుతున్నారని అన్నారు. ఆర్బీఐ నిబంధనల ప్రకారంగానే ఏపీ ప్రభుత్వం అప్పులు చేస్తుందని స్పష్టం చేశారు. పరిమితికి మించి చేసినట్లయితే ఢిల్లీలో ఫిర్యాదు చేయొచ్చు కదా అనిప్రశ్నించారు. ఎంపీ అవ్వడానికి బిజెపిని టీడీపీకి తాకట్టు పెట్టడానికి పురందేశ్వరి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.



TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

# రైతులకు పెట్టుబడి రాయితీ విడుదల

**రూ. 1,294.58 కోట్ల పరిహారం అందచేత**

**11.59 లక్షల మంది రైతుల ఖాతాలకు జమ**

**తుపాన్‌తో పంటలు దెబ్బతిన్న రైతులకు ఊరట**

**రైతన్నలకు అండగా నిలిచామని వెల్లడిరచిన సిఎం జగన్**

**అమరావతి,మార్చి6(పీపుల్స్ మోటివేషన్) :**
వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్‌`2023లో ఏర్పడిన కరువు సాయంతో పాటు రబీ సీజన్ ఆరంభంలో గతేడాది డిసెంబర్‌లో సంభవించిన మిచాంగ్ తుపాన్ వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు పెట్టుబడి రాయితీని ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ విపత్తుల వల్ల నష్టపోయిన 11.59 లక్షల మంది రైతుల ఖాతాలకు రూ. 1,294.58 కోట్ల పరిహారాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ, ఖరీఫ్ వర్షాభావం వల్ల, మిచాంగ్ తుపాను వల్ల నష్ట పోయిన రైతులకు సీజన్ మగిసే లోగా రైతన్నలకు తోడుగా,అండగా ప్రభుత్వం ఉంటుందనే భరోసాను కల్పిస్తూ అడుగులు ముందుకేస్తున్నా మన్నారు. రైతులకు నష్టం జరిగితే ప్రభుత్వాలు ఇంత క్రమం తప్పకుండా, పారదర్శకంగా చేయాల్సిన మంచి రాష్ట్రంలో ఎప్పుడూ చేయలేదు. మొట్టమొదటి సారిగా పరిస్థితులు మార్చాం. గ్రామస్థాయిలో ఆర్బీకేలు, సచివాలయాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ..సాగుచేసిన ప్రతి ఎకరాకూడా ఇ`క్రాప్ కింద నమోదు చేస్తున్నాం. ఎవరు ఎంత సాగు చేశారు? ఏ పంట వేశారనే పూర్తి డేటా అందుబాటులోకి వస్తోంది. రైతులు ప్రకృతివైపరీత్యాల కారణంగా నష్టపోతే వారి జాబితాను సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నాం. ఇలాంటి గొప్ప వ్యవస్థ గ్రామస్థాయిలోకి వచ్చింది. అవినీతికి, వివక్షకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ప్రతి రైతుకు అందాల్సిన సహాయాన్ని సకాలంలో అందిస్తున్నామని అన్నారు. మన ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం. దీనికి నేను చాలా సంతోషిస్తున్నాను, ఆనంద పడుతున్నాను. ప్రభుత్వం తోడుగా నిలబడుతుందనే నమ్మకాన్ని కలిగించాం. తుపాను కారణంగా రంగు మారిన ధాన్యాన్ని, తడిసిన ధాన్యాన్ని వెనువెంటనే కొనుగోలు చేశాం అన్నారు. రైతులు నష్టపోకుండా అలాంటి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి ఆదుకున్నాం. 3.25లక్షల టన్నుల రంగుమారిన, తడిసన ధాన్యాన్ని కొనుగోలు చేశాం. అన్నిరకాలుగా ఈ ప్రభుత్వం తోడుగా నిలిచి, అందాల్సిన సహాయాన్ని సమయానికే ఇస్తామన్న భరోసాను కల్పించాం. వర్షాభావం, తుపాను వల్ల నష్టపోయిన రైతులకు సుమారుగా రూ.1300 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ కింద ఇస్తున్నాం. మొట్టమొదటి సారిగా ఈ 58 నెలల కాలంలో ఉచిత బీమా కింద రూ. 7,802 కోట్లు రైతులకు చెల్లించాం. గత ఐదేళ్లతో పోలిస్తే రూ. 3,411 కోట్లు మాత్రమే రైతులకు బీమా ఇచ్చారు. ఆ ఐదేళ్లలో ప్రతి ఏటా కరువు వస్తున్నా కేవలం 30 లక్షలమంది రైతులకు మాత్రమే 3,411 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఈ సంవత్సరంలో కాస్త వర్షాభావ పరిస్థితులు తప్పిస్తే ప్రతిఏటా కూడా మంచి వర్షాలు పడ్డాయి. నాలుగేళ్లకాలంలో ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించాల్సిన అవసరం రాలేదు. అలాంటి పరిస్థితుల్లో కూడా 54 లక్షలమందికిపైగా రైతులకు బీమాను అందించిన తోడుగా నిలిచాం. ఇ`క్రాప్ చేసి రైతులకు ఆటోమేటిక్‌గా ఉచిత పంట బీమాను అందిస్తున్నాం అన్నారు. ఈ 58 నెలల కాలంలో కొత్త ఒరవడిని తీసుకు రాగలిగాం అని వివరించారు. పెట్టుబడి సహాయంగా ఏటా రూ.13500 ఇస్తున్నాం గతంలో ఎప్పుడూ కూడా ఇలా చేయలేదు. 63 శాతం మంది రైతులకు అర హెక్టారు కన్నా తక్కువ భూమిమాత్రమే ఉంది. 87 శాతం మంది రైతులకు హెక్టారులోపే భూమి ఉంది. తాజాగా సబ్ డివిజన్లు జరిగిన తర్వాత వచ్చిన డేటా ఇది. క్రమం తప్పకుండా వీరికి రైతు భరోసా అందుతోంది.ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు వల్ల కరువు మండలాలను ప్రకటించాం. వారికి కూడా ఇన్‌పుట్ సడ్సిడీ ఇస్తున్నాం. అలాగే తుపాన్ కారణంగా నష్టపోయిన వారికి కూడా ఇన్‌పుట్ సబ్సిడీ విడుదలచేస్తున్నాం. వీరందరికీ కూడా ఈ జూన్‌లో బీమా డబ్బు కూడా చెల్లిస్తాం అని వివరించారు. రైతులు ఎక్కడా కూడా నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రత్యామ్నాయ పంటల వేసుకునేందుకు సబ్సిడీపై విత్తనాలు కూడా అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఉలవలు, కంది, రాగి, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు, జొన్న లాంటి పంటలకు సంబంధించి విత్తనాలు పంపిణీ చేశాం. తుపాను వల్ల డిసెంబర్ 4న రైతులకు నష్టం జరిగితే డిసెంబర్ 8 కల్లా వారికి సబ్సిడీపై విత్తనాలు ఆర్బీకేల ద్వారా పంపిణీ చేశాం. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం.. ఎలాంటి ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించి తగిన విధంగా తోడుగా నిలుస్తుందని జగన్ వివరించారు.

## గుంతకల్లు వైసిపిలో విభేదాలు

**అనంతపురం, మార్చి6(పీపుల్స్ మోటివేషన్) :**
జిల్లాలోని గుంతకల్లు నియోజకవర్గం వైసీపీలో మరోసారి వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. బీసీలను ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి అడుగడుగునా అవమానిస్తున్నారని మాజీ ఏడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ పామిడి వీరా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పామిడి పట్టణంలో బుధవారం వైఎస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి ప్రసంగించారు. అయితే ఈ సమయంలో ఎమ్మెల్యే బీసీలకు ఏం చేశారని పామిడి వీరా ప్రశ్నించారు. ఎమ్మెల్యే బీసీల సమావేశానికి పిలిచి తమకు ఎందుకు మాట్లాడే అవకాశం ఇవ్వట్లేదని పామిడి వీరా నిలదీశారు.ఇక్కడ ఎవ్వరూ మాట్లాడకూడదని తాను చెప్పిందే వినాలని ఎమ్మెల్యే హెచ్చరించారు. అయితే తాను మాట్లాడటానికి ఎందుకు అవకాశం ఇవ్వడం లేదని ఎమ్మెల్యేపై పామిడి వీరా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఎమ్మెల్యేను ప్రశ్నించడంతో స్టేజ్ పైనే ఇద్దరు బాహాబాహికి దిగారు. అయితే పామిడి వీరాను ఉద్దేశిస్తూ 'ఏయ్ ముందు నువ్వు స్టేజి మీద నుంచి పోవయ్యా' అంటూ వీరాను ఎమ్మెల్యే ఆదేశించారు.

# వెలిగొండ ప్రాజెక్ట్ జాతికి అంకితం









**ప్రాజెక్టుతో దశాబ్దాల కల నెరవేరింది**

**30 మండలాల్లో 15.25 లక్షల మందికి తాగునీరు**

**టెన్నల్‌తో ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాలకు ప్రయోజనం**

**నాలుగు లక్షల 47వేల ఎకరాలకు సాగునీరు**

**ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిఎం జగన్**

**ఒంగోలు,మార్చి6(పీపుల్స్ మోటివేషన్):**
వెలిగొండ ప్రాజెక్టుతో దశాబ్దాల కల నెరవేరిందని, టన్నెల్‌లో ప్రయాణించినప్పుడు సంతోషంగా అనిపించిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూ, అద్భుతమైన ప్రాజెక్ట్ పూర్తి చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. వెలిగొండ ప్రాజెక్టుతో దశాబ్దాల కల నెరవేరిందని, టన్నెల్‌లో ప్రయాణించిన ప్పుడు సంతోషంగా అనిపించిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మహానేత వైఎస్సార్ వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఆయన కుమారుడిగా ఈ ప్రాజెక్టును నేనే పూర్తి చేయడం గర్వంగా ఉంది. ఇది దేవుడి రాసిన స్క్రిప్ట్. ఈ ప్రాజెక్టుతో 30 మండలాల్లో 15.25 లక్షల మంది తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించాం. ఈ టెన్నల్ వల్ల ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాలకు ప్రయోజనం కలుగుతుంది. వెలిగొండ ప్రాజెక్ట్‌తో నాలుగు లక్షల 47వేల ఎకరాలకు సాగునీరు అందు తుందన్నారు. మొదట దోర్నాల మండలం ఎగువ చెర్లోపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం వ్యూ పాయింట్ నుంచి వెలిగొండ ప్రాజెక్టును, రెండో టన్నెల్‌ను పరిశీలించారు. 2019లో వైఎస్ జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేయడంపై ప్రత్యేక దృష్టిపెట్టారు. గత 58 నెలల పాలనలో దాదాపు రెండేళ్లు కరోనావల్ల పనులు చేయలేని పరిస్థితి. అయినాసరే.. మొదటి సొరంగం పనుల్లో మిగిలిన 2.883 కిమీల పనులను 2019, నవంబరులో ప్రారంభించి.. 2021, జనవరి 13 నాటికి పూర్తిచేయించారు. 2014?19 మధ్య టీడీపీ సర్కార్ హయాంలో మొదటి సొరంగంలో రోజుకు సగటున 2.41 మీటర్ల మేర తవ్వితే.. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రోజుకు సగటున 4.12 మీటర్ల మేర తవ్వడం గమనార్హం. అలాగే, శ్రీశైలం రిజర్వాయర్ నుంచి మొదటి సొరంగం ద్వారా నల్లమలసాగర్‌కు నీటిని విడుదలచేసే హెడ్ రెగ్యులేటర్ పనులను అదే ఏడాది పూర్తి చేయించారు. మంగళవారం నాటికి రెండో సొరంగం తవ్వకం పనులు పూర్తయ్యాయి. 7.685 కి.మీల పొడవున తవ్వకం పనులు, హెడ్ రెగ్యులేటర్ పనులు కూడా పూర్తయ్యాయి. శ్రీశైలానికి వరద వచ్చేలోగా టీబీఎంను సొరంగం నుంచి బయటకు తీయనున్నారు. మరోవైపు.. 2014?19 మధ్య చంద్రవిబాబు సర్కార్ హయాంలో రెండో సొరంగం రోజుకు సగటున 1.31 మీటర్ల మేర తవ్వితే.. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రోజుకు 7.25 మీటర్లు (టీబీఎం ద్వారా 1.45, మనుషుల ద్వారా 6.80 మీటర్లు) తవ్వడం గమనార్హం. ప్రకాశం జిల్లాలో విస్తరించిన నల్లమల పర్వత శ్రేణులకు సమాంతరంగా వెలుపల ఉన్న కొండలను వెలిగొండలు అంటారు. వెలిగొండ శ్రేణుల్లో సుంకేశుల, కాకర్ల, గొట్టిపడియ వద్ద కొండల మధ్య ఖాళీ ప్రదేశాల (గ్యాప్)ను కలుపుతూ 373.5 మీటర్ల పొడవు, 63.65 మీటర్ల ఎత్తు (సుంకేశుల డ్యామ్)తో.. 587 మీటర్ల పొడవు, 85.9 మీటర్ల ఎత్తు (గొట్టిపడియ డ్యామ్)తో 356 మీటర్ల పొడవు, 57 మీటర్ల ఎత్తు (కాకర్ల డ్యామ్)తో మూడు డ్యామ్‌లు నిర్మించడంతో నల్లమల పర్వత శ్రేణులు, వెలిగొండ కొండల మధ్య 62.40 చదరపు కిలోమీటర్ల ప్రదేశంలో 53.85 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నల్లమలసాగర్ సహజసిద్ధంగా రూపుదిద్దుకుంది.

# యాదాద్రి వైభవం అద్భుతం !

**యాదాద్రి, మార్చి6(పీపుల్స్ మోటివేషన్):**
హిరణ్యకశిపుణ్ని నృసింహుడు వధించాక ప్రహ్లాదుడికి సౌజన్యమూర్తిగా, భక్తాభయ వరదుడిగా తన దర్శనాన్ని అనుగ్రహించిన దివ్య సన్నిధే` యాదగిరి క్షేత్రమని పురాణాలు విశ్లేషించాయి. పాంచరాత్ర ఆగమోక్త విధానంలో ఈ క్షేత్రంలో నిత్యోత్సవాలతో మొదలుకొని బ్రహ్మోత్సవాల వరకు నేత్రపర్వంగా కొనసాగుతాయి. ప్రతి ఏటా ఫాల్గుణ శుద్ధ విదియ నుంచి ద్వాదశి వరకు పదకొండు రోజులపాటు యాదాద్రిలో బ్రహ్మోత్సవ సంరంభం పరిఢవిల్లుతుంది.యాదర్షి తపస్సు చేసిన ఆ గిరి యాదగిరి. సింహాకార గుహాలయంలో గరుడ శిలపై స్వయంభువుగా, నృసింహుడు భక్తానుగ్రహ కారక మూర్తిగా విలసిల్లుతున్నాడు. విశేషమైన జలనిధి కలిగిన ప్రదేశంపై భారీ ఏకశిలాగిరి ఉన్న క్షేత్రమే యాదగిరి. జలం జీవశక్తికి సంకేతం. సంపదకు చిహ్నం. సకల జీవులకు చైతన్యదాయక శక్తిగా నారసింహుడు ఆకృతి దాల్చాడు... జగద్గురువు ఆదిశంకరులు నృసింహుడిని జీవులకు ప్రాణదీప్తిగా దర్శించారు. కాకతీయులు ఈ క్షేత్రాన్ని చాలా అభివృద్ధి చేశారు. శ్రీకృష్ణదేవరాయలు పదిహేనో శతాబ్దంలో ఈ ఆలయాన్ని దర్శించి, భూరి విరాళాలు సమర్పించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. కీసరగుట్టను రాజధానిగా చేసుకుని పరిపాలించిన తూర్పు చాళుక్యరాజు త్రిభువన మల్లుడికి యాదగిరి స్వామి ఆరాధ్య దైవం. యాదగిరి క్షేత్రం ప్రస్తుతం నవ్యకళా సౌందర్యాన్ని సంతరించుకుంది. తెలంగాణ ప్రభుత్వం యాదగిరి ఆలయాన్ని సంపూర్ణంగా పునర్నిర్మించింది. ఆళ్వారుల ముఖ మంటపాలు, నలుదిక్కులా మాడవీధులు, సప్త గోపురాలు, అంతర బాహ్య ప్రాకారాలతో కాకతీయ, చాళుక్య, హోయసాల, పల్లవుల కాలంనాటి శిల్పకళా నైపుణ్యాల్ని మేళవించారు.రుద్రగిరి, దేవగిరి, వేదగిరి, ప్రసన్నగిరిగా వినుతికెక్కిన యాదగిరి భక్తుల అభీష్టాల్ని నెరవేర్చే భవ్యమైన దివ్యగిరి!

# అమేథీ నుంచే రాహుల్ పోటీ

**- మరోమారు స్మృతి ఇరానీతో ఢీ - జిల్లా కాంగ్రెస్ స్పష్టీకరణ**

**లక్నో,మార్చి6(పీపుల్స్ మోటివేషన్):**
లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో.. రాజకీయ పార్టీలన్నీ తమ అభ్యర్థులను ఫైనల్ చేసే పనిలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే బీజేపీ 195 మందితో కూడిన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేయగా.. ఇండియా కూటమి ఇంకా సీట్ల సర్దుబాటు విషయంపై చర్చలు జరుపుతోంది. అయితే.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈసారి ఏ స్థానం నుంచి పోటీ చేస్తారన్నది గత కొన్ని రోజుల నుంచి హాట్ టాపిక్‌గా మారింది. తన కంచుకోట అయిన అమేఠీ నుంచే పోటీ చేస్తారా? లేక గత ఎన్నికల్లో పరాభావం ఎదురైన తరుణంలో మరో స్థానం నుంచి బరిలోకి దిగుతారా? అనే సస్పెన్స్ నెలకొంది. అయితే రాహుల్ అమేథీ నుంచి పోటీ చేస్తారని రాష్ట్ర కాంగ్రెస్ స్పష్టం చేసింది. దీంతో ఈ సస్పెన్స్‌కు తెరపడిరది. రాహుల్ గాంధీ ఈ ఎన్నికల్లోనూ అమేఠీ నుంచే బరిలోకి దిగనున్నారని స్పష్టత వచ్చింది. ఈ విషయాన్ని ఆ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రదీప్ సింఘాల్ తెలిపారు. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని వెల్లడిరచారు. తన ఢల్లీపర్యటనను ముగించుకొని వచ్చిన తర్వాత ప్రదీప్ ఈ విషయాన్ని వెల్లడిరచడం గమనార్హం. అయితే.. దీనిపై పార్టీ హైకమాండ్ నుంచి ఎలాంటి సమాచారం లేదు. ఒకవేళ ప్రదీప్ చెప్పినట్లు రాహుల్ ఈసారి అమేఠీ నుంచి బరిలోకి దిగితే.. మరోసారి బలమైన పోటీ జరిగే అవకాశం ఉంది. ఎందుకంటే.. కేంద్రమంత్రి స్మృతి ఇరానీ కూడా అమేఠీ నుంచే పోటీ చేస్తున్నారు. ఇటీవల బీజేపీ ప్రకటించిన తొలి జాబితాలో ఆమె స్థానం సంపాదించుకున్నారు. కాగా.. అమేఠీ స్థానం కాంగ్రెస్‌కు కంచుకోట. 1967లో ఆ స్థానం ఏర్పడినప్పటి నుంచి 2019 దాకా.. కాంగ్రెస్ అభ్యర్థులే అక్కడ విజయం సాధిస్తూ వచ్చారు. సంజయ్ గాంధీ రెండుసార్లు, రాజీవ్ గాంధీ మూడుసార్లు, సోనియా గాంధీ ఒకసారి ఈ స్థానం నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఇక రాహుల్ గాంధీ 2002 నుంచి 2019 వరకు అమేఠీ నుంచి పోటీ చేసి గెలిచారు. కానీ.. 2019 ఎన్నికల్లో మాత్రం స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. అయితే.. 2014 ఎన్నికల్లో మాత్రం స్మృతి ఇరానీ ఓటమిపాలయ్యారు. ఇప్పుడు 2024లో రాహుల్ ఇక్కడి నుంచి బరిలోకి దిగితే.. పోటీ రసవత్తరంగా ఉండబోతుంది.

TITLE CODE: APTEL16281
తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ
గురువారం 07 | మార్చి | 2024
Peoples Motivation News



# దళారుల మోసాలు





## చింతూరు సంతలో మిర్చి రైతుల దగ్గర అతితక్కువ ధరకు కొనుగోలు

### దళారుల వల్ల ప్రభుత్వం ఆదాయానికి మరియు మిర్చి రైతులకూ భారీ నష్టం

**చింతూరు, మార్చి06(పీపుల్స్ మోటివేషన్):**
ఈ రోజు అనగా బుధవారం చింతూరు సంత సందర్బంగా చింతూరు మిర్చి రైతులు తమ పంట మిర్చి ధాన్యన్ని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వినియోదారులకు అమ్ముటకు రాగానే కొందరు మిర్చి దళారులు సదరు రైతుల నుండి తక్కువ రేటుకు కొనుగోలు చేయుటకు ప్రయత్నించగా, చింతూరు సంత పాట యాజమాన్యం వారు వెళ్లి ప్రశ్నించగా పొంతన లేని సమాధానం చెప్తూ బెదిరించడం జరిగింది, అనంతరం ఆర్టికల్చర్ ఆఫీసర్ ముత్తయ్య కి సమాచారం ఇవ్వడంతో చింతూరు పీ ఓ కావూరి చైతన్య కి తెలిచెయగాతక్షణమే స్పందించి చింతూరు ,యం ఆర్ఒ ఆర్ ఐ సదరు ప్రదేశానికి రావడం తో దళారులు పారిపోయారు, అనంతరం పీఓ సదరు రైతులతో మరియు సంత యాజమాన్యం వారితో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి చింతూరు యం ఆర్ ఒ ఆర్ఐ కు మరలా ఇలాంటివి జరగకుండా ఆదేశాలు ఇవ్వడం జరిగింది, తద్వా రా రైతులు మరియు సంత యాజమాన్యం పీఓ కి ధన్యవాదములు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో చింతూరు ఐటిడిఎ పీఓ, ఆర్టికల్చర్ ఆఫీసర్ కోలా ముత్తయ్య చింతూరు యం ఆర్ ఓ ఆర్ఐ లు రైతులు, ఆదివాసీ నాయకులు సరియం భుచ్చయ్య, తుర్రం సుబ్బయ్య, సంవలం రాము మహిళా నాయకులు సత్యవతి బయమ్మ రాములమ్మ కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం సెంటర్ లో ఘోర రోడ్డు ప్రమాదం

**ఆటోను ఢీ కొట్టిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు**
**ముగ్గురికి తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం**



**బూర్గంపాడు, మార్చి 06 (పీపుల్స్ మోటివేషన్):**
బూర్గంపాడు మండలంలోని లక్ష్మీపురం వద్ద బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మైబాద్ నుంచి వస్తున్న ఆటోని ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్సు వెనక నుంచి బలంగా ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గరికి తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో హుటాహుటిన ఖమ్మం తరలించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ నుంచి వస్తున్న టీఎస్ 28 టి 7306 నెంబర్ గల ప్యాసింజర్ ఆటో మహబూబాద్ నుంచి వస్తున్న క్రమంలో హైదరాబాద్ నుంచి వచ్చే శ్రీకృష్ణ ట్రావెల్ చెందిన ప్రైవేట్ బస్సు వెనక నుండి బలంగా ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గరికి తీవ్ర గాయాలు కాగా ఆటో నడుపుతున్న చిన్నూరు సతీష్ కి తలకు వెన్నుపూసకు బలమైన గాయం కావడంతో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యుల సూచన మేరకు ఖమ్మం పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చెన్నూరు సతీష్ కి తలకు బలమైన గాయం కావడంతో పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలియజేశారు. సంబంధింత సంఘటనపై బూర్గంపాడు పోలీస్ స్టేషన్లో బాధితుడు తల్లి చెన్నూరు వెంకటరమణ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పదో తరగతి పరీక్ష లో గత ఏడాది కంటే ఈసారి ఉత్తీర్ణత శాతం పెంచాలి

**వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
**పరీక్ష సమయంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి**
**ప్రతి ఒక్క విద్యార్థి చక్కని ఆహార నియామకాలు పాటించాలని**
**వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంజిత్ గంగ్వార్**



**వనపర్తి, మార్చి 06 (పీపుల్స్ మోటివేషన్):-**
వనపర్తి జిల్లా పదోతరగతి పరీక్షలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంజిత్ గంగ్వార్ బుధవారం కలెక్టరేట్ సముదాయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఆయన బేటి అయ్యారు.ప్రసంగిస్తూ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఉండి చదువుతున్న పదోతరగతి విద్యార్థుల పరీక్షల సన్నదత్తపై షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారులతో భేటీ అయ్యారు. పదో తరగతి పరీక్ష లో గత ఏడాది కంటే ఈసారి ఉత్తీర్ణత శాతం పెరగాలని 100% ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.విద్యార్థులకు ఇప్పటికే స్టడీ మెటీరియల్ అందిందని వారికి చదవడంలో ఏమైనా సందేహాలు ఉంటే అధ్యాపకులు నివృతి చేయాలని సూచించారు.పరీక్షలో అతి ముఖ్యమైన అంశాలపై అధ్యాపకులు విద్యార్థులకు ప్రత్యేకతరగతులు తీసుకోవాలని అన్నారు.అంతే కాకుండా వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ఆంగ్లం,హిందీ,గణితం పై.విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలని సూచించారు.పరీక్ష సమయంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.ప్రతిఒక్కరు చక్కని ఆహార నియామకాలు పాటించాలని ఏవైనా చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించి జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంజిత్ గంగ్వార్, వనపర్తి జిల్లా షెడ్యూల్ కులాల అధికారులు నుషిత.ఏ ఎస్ డి ఓ మల్లేశం.సూపర్డెంట్ లు.హె డెడబ్ల్యు ఓ లు.ట్యూటర్ లు తదితరులు పాల్గొన్నారు.



## మద్యం మాఫియాకి మధ్య తరగతి కుటుంబాలు బలి!



తెలంగాణ ప్రభుత్వం బెల్ట్ షాపు లను రద్దు చేయాలని ఓ పక్క కసరత్తు ఆరంభించింది. అయినా సరే అదనంగా మరో పక్క వీధికో నాలుగు బెల్ట్ షాప్ లు చొప్పున రాష్ట్ర మంతా పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అసలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ముఖ్య మంత్రి కావడం మద్యం దుకాణాలకు, మద్య ప్రియులకు, మద్యం ధరలకు రెక్కలు వచ్చాయి. ఎమ్మార్పీ ధరలకే అమ్మకాలు అంటూ లైసెన్సు షాపులో ఎమ్మార్పీ ధరలకు మద్యం విక్రయం చేస్తూ ప్రముఖమైన కొన్ని బ్రాండ్లను బెల్ట్ షాపులకు తరలించి షాప్ లలో పది రూపాయలు అదనంగా వసూలు చేస్తూ బెల్ట్ షాపులలో మారో 10 రూపాయల చొప్పున మొత్తం 20 నుంచి 50 రూపాయలు అదనంగా వసూలు చేసి లాభాలు గడించిన ప్రత్యేక తెలంగాణ గా మన రాష్ట్రం గత ప్రభుత్వ కాలంలో మద్యం తెలంగాణగా రూపు దిద్దుకుంది. నూతనంగా తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడంతో ఇలాంటి ఆగడాలకు ఇక చెక్కు పడ్డటేననే ఆశలు కుడా గాలిలో కలిసి పోతాయో తెలియదు కానీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెల్ట్ షాప్ లని తొలగించాలి అని చాలా సందర్భాల్లో తెలియజేశారు. కానీ రాష్టంలో కొన్ని ప్రాంతాల్లో సిండికేట్ మూస ఫార్ములాతో 20 నుండీ 50 రూపాయల వరకూ మద్యం తాగే వారి వద్ద నుండీ అధిక వసూళ్లకు దారతీస్తుంది.

**విరివిగా మద్యం అమ్మకాలు........**
ఏజెన్సీ ప్రాంతాలే కాదు, పట్టణాల్లో కుడా కనీసం కూరగాయల దుకాణం మొదలుకొని బట్టల షాప్ ల వరకూ నిత్య అవసర సరుకులు అమ్మినట్ల అయా ఆయా మండలాల్లో ఈ మధ్యాన్ని అధిక ధరలకు అమ్ముతువుంటునారు, మద్యం ప్రియులు ఉదయం 10: 30గంటలకు లైసెన్స్ షాపులు తెరిచే వరకు ఆగలేక విరివిగా లభించే ఈ బెల్ట్ షాప్ ల ద్వారా మద్యంతోనే మోక్షం కదుకోవడం తో పని పాటలు మని అనేక కుటుంబాలు ఆర్థిక భారం తో రోడ్డున పడుతున్న సంఘటనలు ఆయా మండలాల్లో మనకు కనిపిస్తూనే వుంటున్నాయి. ఇక చిన్న పిల్లలు అయితే ఈ బెల్ట్ షాపు ల ద్వారానే చాటు మాటు గా మద్యానికి బానిసై విద్య మానేసి తమ ఆరోగ్యాలను, చక్కటి,భవిష్యత్తును తెలిసి తెలియక చింద్రం చేసుకుంటున్నారు. అధికారుల పట్టింపు యేది..... నేటి బాలలే రేపటి పౌరులు అనే కంటే నేటి బాలలే రేపటి మద్యం ప్రియులు అన్న విధంగా మన తెలంగాణ రాష్ట్రం మారక ముందే చోద్యం చూస్తున్న అధికారులకు తమ విధుల బాధ్యతలను విధిగా గుర్తు చేసినా నిద్ర మత్తులో సంబంధిత అధికారులు.ప్రభుత్వం అయినా పట్టించుకోవాలి.....నూతన ప్రభుత్వం మా రాష్టానికి నూతన రూపు మద్యం సిండికేట్ మాఫియా అక్రమ ఆగడాలను అంత ముందిస్తెనే ఈ మండలాల్లో నీ ప్రజల బ్రతుకులు బాగుంటాయని కొందరు మేదావులు, విశ్లేషకులు, అభిప్రాయపడుతున్నారు.

**బీరవేల్లి అవినాష్ఎంఏ, ఏంసిజె (జర్నలిజం) జర్నలిస్ట్..**

## ముఖ్యమంత్రి సభ ప్రాంగణాన్ని పరిశీలించిన పోదెం వీరయ్య



**పినపాక, మార్చి 06 (పీపుల్స్ మోటివేషన్):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం బూర్గంపాడు లేదా లక్ష్మీపురం గ్రామాలలో ఈనెల 11వ తారీఖున నిర్వహించదలచిన గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పబ్లిక్ మీటింగ్ స్థలాన్ని పరిశీలిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మరియు ఏఐసీసీ సభ్యులు శ్రీ పొదెం వీరయ్య ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దుర్గాప్రసాద్ చందా సంతోష్ కుమార్ డి సి సి మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి పుడి కృష్ణారెడ్డి భద్రాచలం మండల అధ్యక్షుడు సరేళ్ళ నరేష్ జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు, బెల్లంకొండ వాసుదేవరావు పుల పెల్లి సుధాకర్ రెడ్డి బాదం రమేష్ రెడ్డి పిచ్చి రెడ్డి , కాటమ్ వెంకట్రాం రెడ్డి , ఖాజా ,యువజన నాయకులు సరేళ్ళ వెంకటేష్, సుధీర్, రహీం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక స్తోమత లేక అనారోగ్యంతో మృతి చెందిన వినోద్ కుమార్



**వనపర్తి, మార్చి 06 (పీపుల్స్ మోటివేషన్):**
వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన బైండ్ల రాసమోని వినోద్ కుమార్ (32) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడ్డ వినోద్ కుమార్ కుటుంబం.ఈ క్రమంలో వినోద్ కుమార్ అనారోగ్యం విషమించడంతో.. ఆర్థిక స్తోమత భారంతో ప్రైవేట్ హాస్పిటల్ లో చేరలేక..మహబూబ్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో చేరి చికిత్స పొందుతూ..బుధవారం ఉదయం మృతి చెందారు.మృతునికి భార్య పావని, కూతురు పూజ ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకొని సహాయ సహకారాలు అందజేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

## శేరుపల్లి పాఠశాలలో.. ఘనంగా స్వయంపరిపాలనా దినోత్సవం



**శ్రీరంగాపూర్ /వనపర్తి, మార్చి 06 (పీపుల్స్ మోటివేషన్) :** శ్రీరంగాపూర్ మండలం శేరుపల్లి పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై ఆకర్షణీయమైన బోధనాభ్యాసన సామాగ్రి ఉపయోగించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. నేటి స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా కలెక్టర్ గా భార్గవ్, జిల్లా విద్యాశాఖాధికారిగా చైతన్య, మండల విద్యాధికారిగా కార్తీక్, ప్రధానోపాధ్యాయురాలిగా సంధ్య వ్యవహరించారు. మొత్తం 24 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఉత్తమ బోధన అందించిన నేటి ఉపాధ్యాయులకు బహుమతులు అందించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగేంద్రం గౌడ్, నోడల్ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు నరసింహ, రమేష్, గ్రామ పెద్దలు, కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



**చెన్నారా వుపేట, మార్చి 06 (పీపుల్స్ మోటివేషన్):-** మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచారనే సమాచారం మేరకు బుధవారం పోలీసులు గ్రామానికి చేరుకొని సోదా చేయగా లక్కర్సు.రాకేష్ , తండ్రి సాంబయ్య అనే వ్యక్తి తన ఇంటి ప్రాంగణంలో పేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉండడంతో స్థానిక ఎస్సై గూడ అరుణ్ కుమార్ బియ్యన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి బియ్యం సుమారు 13 కింటాన్లు ఉంటాయని తెలిపారు. ఈ అక్రమానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## వేడెక్కుతున్న నల్లగొండ రాజకీయం

**నల్లగొండ, మార్చి6(పీపుల్స్ మోటివేషన్) :** ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాలు వేడెక్కుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సూర్యాపేటలో మాత్రమే బిఆర్ఎస్ నెగ్గింది. అక్కడా ఆనాటి మంత్రి జగదీశ్ రెడ్డి ఒక్కరే గెలిచారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడాని బిఆర్ఎస్ నేతలు ఎవరూ పెద్దా ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది.అసెంబ్లీ ఫలితాల తర్వాత పార్లమెంటుకు సై అన్న నేతలు ఇప్పుడు సైలెంట్ అయ్యారు. ఎక్కడి నుంచైనా పోటీకి సిద్ధమే అన్న మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కొడుకు పోటీకి ఇప్పుడు వెనుకంజ వేస్తున్నారని సమాచారం. ఇదే సందర్భంలో గుత్తా దూకుడును అడ్డుకునే ప్రయత్నాలు సొంత పార్టీలోనే మొదలయ్యాయి. మరో వర్గం చెక్ పెట్టే ప్రయత్నం చేసిందన్న టాక్ వినిపిస్తోంది. ఎంపీ టికెట్ రాజకీయాలతో ఆ నేతల మధ్య గ్యాప్ మరింత పెరిగిందని అంటున్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉంటానన్న ఆ నేత.. పోటీపై పునరాలోచనలో పడ్డారు. ఇపుడు పార్టీ అధిష్టానంపై ఆ నేత అసంతృప్తితో ఉన్నారా.. లేక పోటీ చేస్తే గెలవమనే భయంతో ఉన్నారా అన్నది చర్చ జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికలో ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ పార్టీ.. పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని వ్యూహాలకు పదును పెడుతోంది. గులాబీ దళపతి పార్లమెంటు నియోజక వర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజక వర్గాలకు గాను కేవలం సూర్యాపేటలో మాత్రమే బీఆర్ఎస్ విజయం సాధించింది. దీంతో ఈసారి నల్గొండ, భువనగిరి లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయడం బీఆర్ఎస్ కు సవాల్ గా మారింది. కృష్ణా జలాలపై కాంగ్రెస్‌ను ఏకిపారేసేందుకు నల్లగొండలో కెసిఆర్ సభ పెట్టినా పెద్దగా ఫలితం ఇవ్వలేదు. అయితే తన కొడుకును రాజకీయ రంగ ప్రవేశం చేయించాలని భావించిన శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.. తనయుడు గుత్తా అమిత్ రెడ్డి ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ, మునుగోడుల నుండి తనయుడి పొలిటికల్ ఎంట్రీకి గుత్తా సుఖేందర్ రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్‌గా అమిత్ వ్యవహరించాడు. పార్లమెంట్ ఎన్నికల్లో తనయుడు పొలిటికల్ ఎంట్రీకి గుత్తా గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

# కుటుంబ పెద్ద బాధ్యత ఇలాగే ఉంటుందా ?

భారతదేశ రాజకీయాలను పూర్తిగా నియంత్రించేందుకు రానున్న రోజుల్లో మోదీ ఇంకా ఎన్ని ఆయుధాలను ప్రయోగిస్తారో ఊహించలేం. ఆయన ఎక్కడి రోటిపాట అక్కడ పాడుతున్నారు. ఇప్పుడు కొత్త నినాదం ఎత్తుకున్నారు. ప్రజలంతా నా కుటుంబం అంటున్నారు. మంచిదే..మరి ప్రజల బాధలు వినాల్సిన పాలకుడిగా మోడీ ఆ పనిచేయడం లేదు. కేవలం తాను చేసిన గొప్పలను గోరంతలు కొండంతలుగా ప్రచారం చేస్తున్నారు. తెలంగాణలో రెండ్రోజుల పర్యటనలో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపారు. కాళేశ్వరంపై కేంద్రం చర్యలు తీసుకోదు. తీసుకుంటున్న రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శించి బిఆర్ఎస్‌కు ప్రాణం పోసే ప్రయత్నం చేశారు. గతంలో కాళేశ్వరం బిఆర్ఎస్‌కు ఎటిఎం అన్న మోడీ ఏనాడూ అవినీతిపై చర్యలు తీసుకోలేదు. కేవలం 370 ఆర్టికల్, అయోధ్యను చూపి సమస్యలు పరిష్కరించానని, ఇది మోడీ గ్యారెంటీ అంటూ ఊదరగొట్టారు. ఈ రెండు కూడా ప్రజలకు కూడు పెట్టేవి కావు. మోడీ చేస్తున్న రాజకీయ విన్యాసాలు ఎక్కువ కాలం పనిచేయవని గుర్తించాలి.

ప్రజలు ప్రధానంగా ధరలతో సతమతం అవుతున్నారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఉపాధి రంగాలు దెబ్బతిన్నాయి. జిఎస్టీతో సామాన్యుల నడ్డి విరుగుతోంది. ప్రధానిగా ప్రజల్లో ఈ సమస్యలను ఏనాడు చర్చించడం లేదు. కుటుంబం అంటున్న మోడీ ఇవన్నీ చర్చించాలి. నిత్యం భజన చేస్తున్న వందిమాగధులు ఈ సమస్యలను అధినేత దృష్టికి తీసుకుని వెళ్లడం లేదు. అప్రజాస్వామిక చర్యలపై కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా పట్టించుకోవడం లేదు. చండీగఢ్‌లో జరిగిన మేయర్ ఎన్నిక తీరును సుప్రీం తప్పుపట్టింది. దీనికి సమాధానం లేదు. లోక్‌సభ ఎన్నికల సమయంలో బిహార్, జార్ఖండ్‌లో ఈడీ స్వైరవిహారం చేస్తున్నాయి. జెఎంఎం కనుక ఎన్డీఏలో ఉండి ఉంటే ఇప్పుడు ఈడీ దాడులనుంచి సోరేన్‌కు బాధలు ఉండేవి కావు. అందుకే ఇవన్నీ పక్కన పెట్టి తను ఓ అవతార పురుషుడినని చెప్పుకోవడం.. చెప్పించుకోవడం ద్వారా మరోమారు ఎన్నిక కావాలని మోడీ చూస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే విపక్షాల్లో అనైక్యత లేదు. వారిలో నిబద్దత లేదు. స్వార్థ రాజకీయాల్లో అవి కొట్టు మిట్టాడుతున్నాయి. ప్రజల సమస్యలను బలంగా వినిపించే గళం లేకుండా పోయింది. అందుకే లోక్‌సభ ఎన్నికల్లో గెలిచేందుకు విపక్షాలు సర్వశక్తులు ఒడ్డుతున్నా లాభం లేదని తెలుస్తోంది. మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే తమ మనుగడ ఏమవుతుందో అని కొన్ని రాజకీయ పార్టీలు భయపడడం, మరి కొన్ని రాజకీయ పార్టీలు ఈ భయంతోనే మోదీ అండదండలకు ప్రయత్నించడం జరుగుతోంది. ఎపిలో జగన్, టిడిపి కూటమి ఇదే కోరుకుంటోంది. మోడీ ప్రాపకం ఉంటే చాలని మోకరిల్లే పరిస్థితికి వచ్చాయి. నిజంగానే మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే అసలు ప్రతిపక్షమే ఉండకపోవచ్చు. కాని ఈ భయం ప్రజల్లో ఏర్పడడం లేదు. కాంగ్రెస్ తదితర పక్షాల తీరు కారణంగానే మోడీ బలోపేతం అవుతున్నారు. దక్షిణాదిన తెలంగాణ, కర్ణాటకలో సాధించిన ఫలితాలు కాంగ్రెస్ ఇతర రాష్ట్రాల్లో ఎందుకు సాధించలేకపోతోందని వివేచన చేయడం లేదు. జాతీయ స్థాయిలో ఒక బలమైన ప్రత్యామ్నాయాన్ని ఏర్పర్చుకోవడం మాత్రమే కాదు, ఈ ప్రత్యామ్నాయాన్ని నీరుకార్చేందుకు చేసే ప్రయత్నాలను వమ్ము చేసే నాయకత్వం కూడా దేశానికి అవసరం. ఈ లోటు స్పష్టంగా కనపడుతోంది.

కేవలం రాహుల్‌ను ముందు పెట్టడం ద్వారా ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలించలేవు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎజెండాగా చేసుకుని ముందుకు సాగడంలో కాంగ్రెస్ తదితర పక్షాలు పూర్తిగా విఫలం అవుతున్నాయి. వారికి ఏది సమస్యనేది తెలియడం లేదు. ఈ క్రమంలోనే రెండ్రోజుల తెలంగాణ పర్యటనలో మోడీ కేవలం తన వాక్చాతుర్యంతో స్థానిక బిజెపి నేతలు ఇచ్చిన సమాచారంతో మాట్లాడారని గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ కొత్త ఏటీఎంలా మారిందని ప్రధాని మోదీ చేసిన ఆరోపణలో రాజకీయం తప్ప నిజాలు లేవనే చెప్పాలి. రాష్ట్రంలో డబ్బు దోచుకొనే పనిలో ఆ పార్టీ బిజీ అయ్యిందని విమర్శించడం ద్వారా తనస్థాయిని ప్రధాని మోడీ తక్కువ చేసుకున్నారు. ఎందుకంటే రాష్ట్రాన్ని దోచుకున్న బిఆర్ఎస్‌ను ఏమీ చేయలేని అసమర్థ ప్రధానిగా మోడీ పేరు సంపాదించుకున్నారు. ఇది తెలంగాణ పల్లెల్లో ఎక్కడికి వెళ్లినా ప్రజలే చెబుతారు. బిఆర్ఎస్‌తో మోడీ కుమ్మక్కయ్యారని చెబుతారు. అవినీతికి పాల్పడుతున్న కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీలపై మోదీ పాలనలో సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్‌స్ట్రైక్స్ ఉంటాయని హెచ్చరించడం ద్వారా బెదిరింపు రాజకీయాలకు పాల్పడ్డారనే చెప్పాలి. తెలంగాణతో పాటు దేశంలోని ప్రజలంతా మూడోసారి బీజేపీకి పట్టం కట్టాలని, 400 ఎంపీ సీట్లు గెలిపించాలని కోరారు. అలా చేయాలంటే ప్రజలు ఏం కోరుకుంటున్నారో మోడీ గుర్తించాలి. కాంగ్రెస్, ఇండియా కూటమి పార్టీలపై మోదీ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ అవినీతిని బట్టబయలు చేస్తుండటంతో ఆ పార్టీ తనపై విమర్శలు చేస్తున్నదని వెల్లడిరచారు. అవినీతి విషయంలో ఎన్ని చర్యలు తసీఉకున్నా ఎవరికీ అభ్యంతరం లేదు.

అంత ఖచ్చితంగా ఉండివుంటే కెసిఆర్, జగన్‌ల అవినీతిపై ఎందుకు ఉపేక్షిస్తు న్నారో బహిరంగ ప్రకటన చేయాలి. తనకు కుటుంబం లేదంటూనే ఇండియా కూటమి తనపై అనైతిక యుద్ధానికి దిగుతున్నదని చెప్పారు. దేశంలోని ప్రతి వ్యక్తి మోదీ కుటుంబ సభ్యుడేనని, తనను ప్రజలంతా తమ కుటుంబసభ్యునిగా భావిస్తున్నారని అన్నారు. ప్రజలపై అంతగా ప్రేమ ఉంటే వారి సమస్యలు వినాలి. వారు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయి నివేదికలు తెప్పించుకోవాలి. పరిష్కారం చూపాలి. వారసత్వ రాజకీయ పార్టీలకు మోదీ భయం పట్టుకున్నదని పదేపదే చెప్పి ప్రజలను నమ్మించ లేరు. దేశాన్ని మూడో అతి పెద్ద ఆర్థికశక్తిగా తీర్చిదిద్దుతానని, ఇది తన గ్యారెంటీ అని వెల్లడిరచారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా అవుతుందని అన్నారు. నిజంగా ఇంతగా అభివృద్ధి చెందితే ప్రజలు ఎందుకు అథఃపాతాళంలోకి తొక్కబడుతున్నారో మోడీ చెప్పాలి. ఎందుకు బతికి బట్టలేక పోతున్నారో చెప్పాలి. ఎందుకు తిండికి కూడా కష్టపడుతున్నారో చెప్పాలి. పెరుగుతున్న ధరలను ఎలా కంట్రోల్ చేస్తారో చెప్పాలి. పెరుగుతున్న ఔషధ ధరలను ఎవరు నియంత్రిస్తారో చెప్పాలి. ఇవన్నీ చెప్పి, ప్రధానిగా చర్యలు తీసుకుని ఉంటే మోడీ తప్పకుండా ప్రతి ఒక్కరి కుటుంబ సభ్యుడు అవుతారు.

# విశాఖ ఉక్కును పట్టించుకోని జగన్

### రాజధాని పేరుతో ప్రజలను మభ్యపెట్టే యత్నం

### ఉక్కు ఉద్యమంతో కళ్లు తెరవని పాలకులు

**విశాఖపట్టణం, మార్చి6(పీపుల్స్ మోటివేషన్) :** విశాఖను రాజధాని చేస్తానని, ఇక్కడి నుంచే పాలన సాగిస్తానని, ఇక్కడే మకాం వేస్తానని సిఎం జగన్ చేసిన ప్రకటన ద్వారా ఇప్పటికిప్పుడు ప్రజలకు ఒరిగిందేమీ లేదు. ఎందుకంటే ఐదేళ్లుగా రాజధాని లేకుండా చేసిన నేతగా జగన్ చరిత్ర కెక్కారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ గత కొంతకాలంగా చేస్తున్న ప్రజాందోళనను పట్టించుకోలేదు. ఈ సమస్యనే పట్టించుకోని జగన్ విశాఖను రాజధాని చేస్తానని చెప్పి ప్రజలను బుకాయించలేరు. విశాఖ సదస్సులో సిఎం జగన్ ఎక్కడా విశాఖ ఉక్కు గురించి ప్రస్తావించలేదు. గంగవరం పోర్టు, విశాఖ ఉక్కు విశాఖకు తలమానికంగా ఉండగా వాటిని ప్రైవేట్ రంగం ఎగురేసుకుపోతున్నాయి. కాంగ్రెస్ పాలకులు అనుసరించిన ప్రైవేటీకరణ విధానాలను మరింత వేగాంగా,నిస్సిగ్గుగా అమలు చేయడం ద్వారా బిజెపి తన ముసుగును తీసేసింది. బిజెపి ప్రజల కోసం పనిచేసే పార్టీ అన్న ముద్రను దూరం చేసుకుంది. పక్కా కార్పోరేట్ వ్యక్తుల కాళ్ల దగ్గర సాగిలపడిన పార్టీగా మార్చివేయడంలో మోడీ, అమిత్ షాలు విజయం సాధించారు. దానికి జగన్

మద్దుతుగా నిలిచారు. ఆదానీ అన్నీ ఎగరేసుకుపోతున్నా పట్టింపు లేకుండా చూస్తున్నారు. బంగారు పళ్లెంలో ఆయనకు అప్పగించేస్తున్నారు.ఎపిలో జరుగుతున్న ఉక్కు పరిరక్షణ ఉద్యమం అటు జగన్, ఇటు బిజెపి నేతలకు కనువిప్పు కావాలి. ప్రజల్లో ఉన్న ఆందోళనలను పట్టించుకోకుంటే మూల్యం చెల్లించుకోక తప్పదని గుర్తించడం లేదు. విశాఖ నుంచే ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమానికి నాంది కానుంది. గతంలో ప్రైవేటీకరణతో ఏం సాధించారో ప్రభుత్వాలు లెక్కలు చెప్పాలి. గతంలో అనేక సంస్థలను ప్రైవేటీకరిస్తే వచ్చిన లాభాలు...ఎంత మేరకు ఉపయోగ పడ్డాయి..ఎంతమందికి అదనంగా ఉపాధి కల్పించారు..జాతీయ ప్రయోజనాలకు ఏమేర లాభం కలిగిందో కేంద్రం ప్రజలకు వివరణ ఇచ్చుకోవాలి. వ్యాపారం సర్కారు పనికాదని ప్రధాని మోడీ గతంలో చేసిన ప్రకటన నిజంగా పలాయనవాదంలా ఉంది. ప్రైవేటీకరణతోనే పురోభివృద్ధి అనుకుంటే అందులో ప్రజల పాత్ర ఎంతో తేలాలి. ప్రభుత్వం నిర్వహణలో ప్రభుత్వరంగ సంస్థలు ఉన్నప్పుడే సామాన్యులకు లబ్ది చేకూరుతుంది. వారికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు దక్కుతాయి. ప్రైవేటీకరణ చేస్తూ పోతే ఈ వర్గాలు మరింతగా అథఃపాతాళానికి తొక్కబడతారు. ప్రైవేటీకరణ మంత్రం పఠిస్తున్న ప్రధాని మోడీ ఇది తమ విధానమని పార్లమెంట్ ఎన్నికల్లో స్పష్టంగా ప్రకటించాలి. ప్రజల సొమ్ముతో నిర్మించుకున్న సంస్థలను అధికారం ఉందికదా అని ఇష్టం వచ్చినట్లుగా తెగనమ్మడం సరికాదు. ఇది ఓ రకంగా పాలనా వైఫల్యంగా చూడాలి. విశాఖ ఉక్కు తమ స్వంత సొత్తు అయినట్టు తెగనమ్మేసే ముందు స్థానిక ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలి. ఉద్యోగుల అభిప్రాయాలు తీసుకోవాలి. నిజానికి విశాఖ ఉక్కు ప్రజల ఉద్యమంతో ఏర్పడ్డది. ఇప్పుడు అదే ప్రజలు దానిని రక్షించుకునేందుకు వీధుల్లో పడ్డారు. ప్రజల ఆందోళనలు పరిగణనలోకి తీసుకోకుంటా పాలకులకు ప్రజలు గుణపాఠం చెబుతారని గుర్తుంచు కోవాలి. గతంలో కాంగ్రెస్ వెనకన ఉండి చక్రం తిప్పిన కార్పోరేట్ శక్తులు ఇప్పుడూ తమ పనులను నెరవేర్చుకుంటున్నారు. విశాఖ ఉక్కు కోసం కేంద్రం పెట్టిన పెట్టుబడి రూ.5000 కోట్లు మాత్రమే. దానికి ప్రతిగా పన్నులని, డివిడెండ్లని రకరకాలుగా విశాఖ ఉక్కు నుండి ప్రభుత్వం రూ.46,000 కోట్లకు పైగా తిరిగి తీసుకున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇకపోతే విశాఖ ఉక్కు కోసం భూములిచ్చిన ప్రజలకు ఆనాడు ఎకరానికి ఇచ్చినది రూ.20,000 మాత్రమే. ఈ రోజు స్టీలు ప్లాంటు భూముల విలువ రూ. లక్ష కోట్లకు పైగా ఉంటుందని మార్కెట్ అంచనా. మరి రూ.5000 కోట్లు పెట్టుబడి పెట్టిన ప్రభుత్వానికి రూ.46,000 కోట్లు దక్కితే, 22,000 ఎకరాల భూములిచ్చిన ప్రజానీకానికి ఎంత దక్కాలి? వారికి విశాఖ ఉక్కులో ఉన్న హక్కుతో పోల్చితే కేంద్ర ప్రభుత్వానికి ఉన్న హక్కు ఎంత? అన్నది ఆలోచన చేయాలి. అలా చేస్తే విశాఖ ఉక్కు కోసం మోడీ ప్రభుత్వం చేసినదేమిటన్నది ఇక్కడ ముఖ్యం. బిజెపి అధికారం లోకి వచ్చాక విశాఖ ఉక్కులో ఏమైనా పెట్టుబడి పెట్టిందా? అన్నది తేల్చాలి. విశాఖ ఉక్కుకు స్వంత గనులను కేటాయించమని డిమాండ్ చేస్తున్నా పట్టించుకోకుండా దానిని అమ్మకానికి పెట్టడం వెనక పెద్ద కుట్ర దాగి ఉందని అర్థం అవుతోంది. కార్పొరేట్లకు ప్రభుత్వరంగ సంస్థలను అప్పనంగా కట్టబెడుతూ.. అమూల్యమైన గనులను కట్టబెట్టడానికి మాత్రమే తోడ్పడే మైనింగ్ విధానాన్ని తెచ్చారు. విశాఖ ఉక్కుకు స్వంత గనులను కేటాయించ దానికి ముందుకు రకాపోవడంలోనే ఈ కుట్ర దాగి ఉంది. పోస్కోకు విశాఖ ఉక్కును కట్టబెట్టడం వెనక ఉన్న వ్యాపార లావాదేవీలు బయటకు రావాలి. విశాఖ ఉక్కును ఏదోవిధంగా కబళించే ఆలోచనలే తప్ప పరిరక్షించి బలోపేతం చేసే ప్రణాళికలపై బిజెపి ఎప్పుడూ దృష్టి పెట్టలేదని గుర్తుంచుకోవాలి. విశాఖ ఉక్కు కోసం అమరులైన 32 మంది త్యాగమూర్తులది ఈ విశాఖ ఉక్కు. వారికి అసలు విలువ కట్టగలిగే దమ్ము ఉందా? వేల ఎకరాల భూములను, తమ కుటుంబాలు తరతరాలుగా బతుకుతున్న ఆ భూములను విశాఖ ఉక్కు కోసం అప్పజెప్పిన వేలాది నిర్వాసితులది ఈ విశాఖ ఉక్కు. ఆ కుటుంబాల త్యాగం ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే హక్కు ఎవరు ఇచ్చారు. తమ రెక్కల కష్టంతో విశాఖ ఉక్కును ఉక్కు కార్మికులు. నడిపిస్తున్నారు. ఆసియా ఖండంలోనే విశిష్టమైన ప్లాంట్‌గా పేరు తెచ్చిపెట్టారు. ఆ ప్లాంట్ నడుపుతూ, ప్రమాదకరమైన జోన్‌లలో సైతం ప్రాణాలకు తెగించి శ్రమించారు. అనేకులు ప్రాణాలను కోల్పోయారు. వీటి త్యాగాలను ఎలా వెలకడతారు. విశాఖ ఉక్కు కోసం చిలుమంత సాయం చేయని బిజెపి ప్రభుత్వానికి అమ్మేసే హక్కు ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు ఇచ్చారన్న ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.

TITLE CODE: APTEL16281
తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ



# గడప గడపకు సూపర్ సిక్స్ పథకాలను వివరించిన బివి జయ నాగేశ్వర రెడ్డి





**ఎమ్మిగనూరు, మార్చి 06 (పీపుల్స్ మోటివేషన్):-** ఎమ్మిగనూరు పట్టణ కేంద్రంలో ఎనిమిదో వార్డు ఎస్సీ కాలనీలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 4 వ రోజు ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి గడప గడప తిరుగుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక అందించే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణ కేంద్రాన్ని మా నాన్నగారు స్వర్గీయ బివి మోహన్ రెడ్డి హయాంలో, మరియు నా హయాంలో అభివృద్ధి చెందింది తప్పితే, నాలుగు సంవత్సరాలుగా వైసిపి పాలనలో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదు. అభివృద్ధి కావాలంటే తెలుగుదేశం ప్రభుత్వం రావాలన్నారు. బటన్ నొక్కుతున్న, బటన్ నొక్కుతున్న పేరుతో ప్రజల పీకలు నొక్కినాడు తప్పితే, నాలుగున్నర సంవత్సరాలుగా అభివృద్ధిలో మాత్రం శూన్యం. మన పిల్లలకు ఉద్యోగాలు రావాలన్నా, త్రాగడానికి నీరు కావాలన్నా, మన పంట పొలాలకు నీరు రావాలన్నా రావలసింది తెలుగుదేశం ప్రభుత్వమే అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడాలంటే ఎమ్మిగనూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సూపర్ సిక్స్ పథకాలను అందిస్తామన్నారు.

# దివ్యాంగుల కృత్రిమ ఉపకరణాలు పరికరాల తయారీ కేంద్రం భూమి పూజ





**డోన్, మార్చి 06 (పీపుల్స్ మోటివేషన్):**
డోన్ మండల అమకతాడు టోల్ గేట్ సమీపంలో సెక్రెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల కృత్రిమ ఉపకరణాలు పరికరాల తయారీ కేంద్ర భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సెక్రెడ్ డైరెక్టర్ తిప్పన్న మాట్లాడుతూ కర్నూలు నంద్యాల జిల్లాలలో దివ్యాంగుల పరికరాల తయారీ కేంద్రం లేకపోవడం వల్ల ఎంతో మంది దివ్యాంగులు ఈ పరికరాలను పొందలేక పోతున్నారు, వారి ఇబ్బందిని గమనించి. ఈ రెండు జిల్లాల దివ్యాంగులకు ఉపయోగకరంగా కృత్రిమ ఉపకరణాలు పరికరాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రగతి, మార్గదర్శి, పల్లవి మండల దివ్యాంగుల సమాఖ్యలు క్రిష్ణగిరి, వెల్దుర్తి, డోన్ మండలాలకు చెందిన సమాఖ్యలు ఈ కార్యక్రమానికి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కర్నూలు జిల్లాదివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు నాగరాజు, శివశంకర్ తిప్పన్న గారిని సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో సెక్రెడ్ సిబ్బంది శివశంకర్, మారుతి ప్రసాద్, వాసుదేవుడు, వీరేశమ్మ, రాజు, కృష్ణగిరి ప్రగతి సమాఖ్య అధ్యక్ష ఉపాధ్యక్షులు రాజేంద్ర, ఈశ్వరయ్య, సభ్యులు మహేశ్వరి, వెల్దుర్తి మండలం మార్గదర్శి సమాఖ్య అధ్యక్ష, ఉపాధ్యక్షులు రామగిడ్డయ్య, బంకు శ్రీరాములు, సభ్యులు సుధాకర్, ఆదిలక్షి , డోన్ పల్లవి మండల దివ్యాంగుల సమాఖ్య నాయకులు పెద్దన్న, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి సిహెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు

**కర్నూలు, మార్చి 06 (పీపుల్స్ మోటివేషన్):-**
బుధవారం కర్నూల్ నగరంలోని స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలోని లోక్ అదాలత్ న్యాయ సేవా సదన్ లో మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు, శాశ్వత లోక్ అదాలత్ ప్రజా ప్రయోజనాల సంస్థ అధ్యక్షుడు ఎం వెంకట హరినాథ్ పాల్గొని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు ఉండాలని, అలాగే మహిళలకు చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంగం మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




## మానవ హక్కులు, యాంటీ కరప్షన్ అసోసియేషన్ కర్నూల్ జిల్లా చైర్మన్ గా వై.శ్రీనివాస్

**కర్నూలు, మార్చి 06 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన వై.శ్రీనివాస్ కు మానవ హక్కులు, యాంటీ కరప్షన్ అసోసియేషన్ కార్పొరేట్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ భారత దేశ ప్రభుత్వ రిజిస్టర్ సంస్థ నందు వై. శ్రీనివాస్ ను కర్నూల్ జిల్లా చైర్మన్ గా హూమన్ రైట్స్ మరియు ఏసీవి చైర్మన్ గా నియమిస్తూ ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు మరియు ఫౌండర్ గండారెడ్డి మల్లికార్జున రెడ్డి నియకమైనట్లు ప్రసార మాధ్యమాలు ద్వారా ఇడేంటి కార్డు నియామక పత్రాలు ,కిట్స్ అందించి తెలియజేశారు. ఈ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం మన ప్రాంతం లో ఎక్కడైనా మానవ హక్కులు ఉల్లంఘన జరిగినప్పుడు నేరం మరియు అవినీతి వ్యతిరేకంగా పోలీసులు,సీబీఐ, సీఐడీ, విజిలెన్స్ ఇతర ప్రభుత్వ శాఖలలో ప్రజలకీ అన్యాయం జరగకండా భారత రాజ్యాంగా పరంగా ప్రాథమిక హ్కులను ఆదేశిక సూత్రాలను గురంచి ప్రజలకు అవగాహన కల్పించి భారత రాజ్యాంగం పరంగా అన్నీ హక్కులను సద్వినియోగం చేసుకునే విధంగా ప్రతి వ్యక్తినీ కూడా చైతన్య పరచి ఎవరి హక్కులు వారు సద్వినియోగం చేసుకొనే విధంగా తెలపడమే ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం మరియు జిల్లా వ్యాప్తంగా ఐ యస్ పి యొక్క సమస్యలను కూడా పరిష్కార దీసా గా చూడాలని జాతీయ అధ్యక్షులు కోరడం జరిగింది నాకు ఈ ఛైర్మన్ హూదా ను ఇవచ్చినందుకు జాతీయ అధ్యక్షులు వారికీ దన్యావదాలు తెలుపుతూ ఈ హూదా కలిగినందుకు గాను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట మీడియా వింగ్ ఛైర్మన్ కొమ్మోజు రమేష్ మరియు మిత్రలు శ్రేయోలాషులు అభినందనలు తెలిజేసారు.

## ప్రభుత్వ డాక్టర్ గా ఉంటూ పేదల నుంచి ప్రైవేట్ హాస్పిటల్ కు దోచిపెడుతున్న డాక్టర్ జార్జిని సస్పెండ్ చేయాలి: సిపిఎం



**డోన్, మార్చి 06 (పీపుల్స్ మోటివేషన్):**
పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న జార్జి ఒక ప్రైవేట్ హాస్పిటల్ తో ఒప్పందం కుదుర్చుకొని ప్రభుత్వ వైద్య శాలకు వచ్చినటువంటి పేద ప్రజలను ఓ ప్రైవేట్ క్లినిక్ కి పంపుతూ అనవసరంగా వైద్యం చేస్తున్నారని ప్రైవేట్ హాస్పిటల్ కు కన్సల్టెంట్ డాక్టర్ గా ఉంటూ ప్రభుత్వ వైద్యశాల నుంచి తాను కన్సల్టెంట్ గా ఉన్న క్లినిక్ కి వెళ్లిన తక్షణమే అక్కడికి వెళ్లి అనవసరమైన వైద్యాన్ని చేస్తూ ప్రైవేటు క్లినిక్ వాళ్లకి లాభం చేకూర్చే విధంగా విధులు నిర్వహిస్తున్న జార్జ్ పై తక్షణమే సమగ్ర విచారణ జరిపించి తనను విధుల నుంచి తొలగించాలని సిపిఎం పట్టణ మండల కార్యదర్శులు నక్కి శ్రీకాంత్, కోయిలకొండ నాగరాజు లు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాల సూపరడెంట్ డాక్టర్ అనిఫ్ కి సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ మండల కార్యదర్శిలు నక్కి శ్రీకాంత్, కోయిలకొండ నాగరాజు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కీహరి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జి అశోక్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

**పత్తికొండ, మార్చి 06 (పీపుల్స్ మోటివేషన్):**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకొని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని పత్తికొండ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీమోహన్ అన్నారు. పత్తికొండ మండల పరిధిలోని పుచ్చకాయల మాడ గ్రామం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థులకు కేపిఆర్ మైత్రి చారిటబుల్ ట్రస్ట్ రామ్మోహన్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని అందజేశారు. విద్యార్థులు భయం వీడి పరీక్షలను రాయాలని ఎస్సై వెంకటేశ్వర్లు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రాజపుత్రుడు, సుధాకర్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



TITLE CODE: APTEL16281
తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

# శేషారెడ్డి విగ్రహం ఏర్పాటు విరమించుకోవాలి

**డోన్, మార్చి 06 (పీపుల్స్ మోటివేషన్):**



డోన్ పట్టణం పాత బస్టాండ్ లో ఆర్థిక శాఖ మంత్రి రాజారెడ్డి వాళ్ళ శేషారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారని. ఆ విగ్రహ ఏర్పాటు విరమించుకోవాలని అఖిల భారత యువజన సమస్య ఏవైఎఫ్ ఆధ్వర్యంలో డోన్ మున్సిపల్ కమిషనర్ జయరాం కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజయ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మనోజ్, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి రాఘవేంద్ర, రజాక్లు మాట్లాడుతూ.. భగత్ సింగ్ భరతమాతను బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేయడం కోసం 23 ఏళ్ల వయసులోనే భగత్ సింగ్, రాజు గురుదేవులు ఉరికంబాన్ని ఎక్కించి భారతదేశ స్వతంత్ర పోరాటానికి ఊపిరి పోసారని అటువంటి భారతదేశ స్వతంత్ర పోరాట అమరవీరుల విగ్రహాలు ఏర్పాటు చేయడం వల్ల యువతలో చైతన్యం చైతన్య స్ఫూర్తి పెరుగుతుందని కానీ ఇక్కడ ఉన్నటువంటి అధికారులు పాలకులు అటువంటి చైతన్యస్ఫూర్తినింతే స్వతంత్ర పోరాట అమరవీరుల విగ్రహాలు ఏర్పాటు చేయకపోగా కులం మతం పేరుతో అధికారంలోకి వచ్చి లక్షల కోట్లు దాచుకున్న రాజకీయ నాయకుల ఎమ్మెల్యేల విగ్రహాలు వీధికొక విగ్రహం ఏర్పాటు చేసుకుంటూ వస్తున్నారని. ఇటువంటి విగ్రహాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి సందేశం ఇవ్వాలని అనుకుంటున్నారని తక్షణమే పాత బస్టాండ్ లో ఏర్పాటు చేసినటువంటి శేషారెడ్డి విగ్రహం ఏర్పాటును విరమించుకొని అక్కడ వెంటనే భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలని లేని పక్షంలో విగ్రహావిష్కరణ అడ్డుకుంటాం అవసరమైతే ఆ విగ్రహాన్ని తొలగించడానికి ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ వెనకాడదని హెచ్చరించడం జరిగింది.

## కూరగాయల మార్కెట్ షాపులు బహిరంగ వేలం నిర్వహించాలి-రామచంద్ర నాయుడు



**డోన్, మార్చి 06 (పీపుల్స్ మోటివేషన్):**
బిజెపి జిల్లా కార్యదర్శి రామచంద్ర నాయుడు మాట్లాడుతూ పట్టణం నడిబొడ్డున అత్యాధునిక వసతుల తో నిర్మించిన కూరగాయలు మార్కెట్ సముదాయంలో షాపులు కేటాయింపు వెంటనే నిలుపుదల చేసి, పత్రిక ప్రకటన చేసి బహిరంగంగా వేలం నిర్వహించాలని, లక్కీ డిప్పు ద్వారా షాపులు కేటాయించడంలో ఆంతర్యం ఏమిటో అందరికి అర్థం అవుతుందని బీజేపీ జిల్లా కార్యదర్శి రామచంద్ర నాయుడు అన్నారు. బుధవారం డోన్ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇస్తూ బహిరంగ వేలం ద్వారానే మున్సిపాలిటీకీ ఆదాయం కూడా పెరుగుతుందని, కేవలం కొందరు రాజకీయ నాయకుల కు మాత్రమే లబ్ది చేకూరేవిదంగా లక్కీ డిప్పు లో షాపులు కేటాయించడం అవి ప్రయివేటు ఆస్తులు కాదు అని, ప్రభుత్వం ఆస్తులు అని బీజేపీ జిల్లా కార్యదర్శి రామచంద్ర నాయుడు గుర్తు చేశారు. వెంటనే బహిరంగ వేలం నిర్వహించలి అని లేని పక్షం లో బీజేపీ పార్టీ ధర్నా కు పూనుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి, జిల్లా ST మోర్చా అధ్యక్షులు డబ్బాలదేవేంద్రుడు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్మీ రామయ్య, ST మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడసారి శివశంకర్,జిల్లా కార్యదర్శి రామచంద్ర నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాఘవేంద్ర ఆచారి,రిటైర్డ్ ఆర్మీ బలరాముడు మరియు బీజేపీ నాయకులు, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంద్యాలలో పాత్రికేయులకు ప్రభుత్వం ఇస్తానని చెప్పిన ఇళ్ల స్థలాల "కథ"...ఏమైంది...?

## నంద్యాలలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు హులక్కేనా..!!

ఏం జరుగుతోంది... ఏం జరగబోతోంది... నాకు ఇప్పుడే తెలియాలి...అని "అతడు" సినిమాలో ఎం.ఎస్ నారాయణ లాగ... అడగాలని ఉంది...కానీ ఎవరిని అడగాలో తెలియడం లేదు...కొద్దిరోజుల క్రితం ఒక జర్నలిస్టు సంఘం నాయకులు స్పందనలో జేసీ ని కలిశారు అయినా ఫలితం శూన్యంజర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం భూమి ఎక్కడ సేకరిస్తున్నారు అనే విషయం కూడా వెల్లడి కానీ వైనంనంద్యాల జిల్లాలోని అర్హులైన జర్నలిస్టుల ఇళ్ల తుది జాబితాను కూడా విడుదల చేయని సమాచార శాఖ అధికారుల నిర్లక్ష్యంజర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం ఏర్పాటుచేసిన కమిటీలో ఉన్న, జర్నలిస్టుల తరపున ప్రాతినిధ్యం సభ్యులుగా ఉన్నవారు కూడా నోరు మెదపని వైనంమరి కొన్ని "రోజుల్లో" ప్రజాస్వామ్య పండుగ ఎన్నికల నోటిఫికేషన్ రాబోతోంది. ఆ తర్వాత మా( జర్నలిస్టుల) ఇళ్ల స్థలాల అంశం అటకెక్కిన ట్లేజర్నలిస్టులకు నంద్యాలలో ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా ఆలస్యం చేసే ప్రక్రియకు తెరవెనుక చక్రం తిప్పుతున్నది ఎవరు..!!నంద్యాల పట్టణంలో, పట్టణ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వచ్చు..నంద్యాల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ఒక ఎకరా భూమి కొనుగోలు చేసేందుకు రూ 6 కోట్లు మొత్తం 5 ఎకరాలకు 30 కోట్లు అవసరం అవుతాయని ప్రభుత్వానికి నివేదిక పంపి చేతులు దులుపుకున్న సమాచార శాఖ అధికార యంత్రాంగంజర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం 5 ఐదు ఎకరాలకు 30 కోట్లు అవుతే అందులో 40% మొత్తం(12 కోట్లు) జర్నలిస్టుల వాటా చెల్లించే స్థితిలో నంద్యాల జర్నలిస్టులు లేరుఒకరు ఇద్దరు తప్ప జిల్లాలోని జర్నలిస్టులందరూ పేద, అత్యంత పేద,మధ్యతరగతి, కుటుంబాలకు చెందిన వారేఇటువంటి పరిస్థితుల్లో 30 కోట్లు పెట్టి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ప్రక్రియ కొనసాగడం అయ్యే పని కాదు.నంద్యాలలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు రాకుండా స్థల సేకరణ పేరుతో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ కొత్తగా భూమిని సేకరణ చేయాలని 30 కోట్ల అంచనాతో ప్రభుత్వానికి నివేదిక పంపడం వెనక భారీగా రాజకీయ లాబింగ్ జరగడమే కారణమా?నంద్యాల లో జర్నలిస్టుల ఇళ్లస్థలాల కోసం అర్హులైన జర్నలిస్టులందరూ ఇకనైనా నిద్ర లేస్తారా లేక ఇంకా నిద్ర పోతూనే ఉంటారా.



# ముస్లిం మైనార్టీ హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

## 10న నంద్యాలలో మైనార్టీ హక్కుల మహా గర్జనను విజయవంతం చేయండి

**నంద్యాల, మార్చి 06 (పీపుల్స్ మోటివేషన్):**
అనాదిగా అన్ని రంగాల్లో వివక్షతకు గురవుతూ పేదరికంలో మగ్గుతున్న మైనార్టీ వర్గాల హక్కుల సాధన కోసం ఉద్యమించాలని రాష్ట్ర ముస్లిం మైనార్టీ నాయకులు డాక్టర్ షేక్ మహబూబ్ బాషా పిలుపునిచ్చారు. హరూన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ వర్గాల హక్కుల సాధన కోసం నంద్యాలలో ఈ నెల 10 న ముస్లిం మైనార్టీల హక్కుల మహా గర్జనకు వేలాది గా రావాలని పిలుపునిచ్చారు.దేశ వ్యాప్తంగా ముస్లిం మైనార్టీలకు చెందిన వక్స్ బోర్డ్ ఆస్తుల పరిరక్షణ ఇక్యమత్యంగా పోరాడుదామని అన్నారు.రాష్ట్రంలో వాక్స్ చెందిన సుమారు66 వేళ భూములు వున్నా సగం భూ కబ్జా దారుల కబంధహస్తల్లో నలిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.కర్నూల్ జిల్లాలో సుమారు 30 వేల భూములు ,విలువైన స్థలాలు ఆక్రమణకు గురైనట్లు తెలుస్తోందని అన్నారు.స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా రాజకీయ పార్టీలు మైనార్టీలను ఓటు బ్యాంక్ గా గుర్తించి పాబ్బం గడుపుతున్నారని అన్నారు.మైనార్టీలకు కంటి తుడుపు చర్యగా అధికారాలు లేని శాఖలు కేటాయిస్తూ చేతులు దులుపుకుంటున్నారు అని ఆరోపించారు.ముస్లిం మైనార్టీలు ఇప్పటికైనా మేల్కొని మన హక్కులు సాధించుకోవడానికి ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని అన్నారు.మా ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.ఆంధ్ర ప్రదేశ లో 66 వేల ఎకరాలకు పైగా ఉన్న వాక్స్ భూములు రక్షించాలి, అన్యాక్రాంతం అయిన భూముల పరిరక్షణ చేసి పేద ముస్లిం మైనార్టీలకు పంపిణీ చేయాలన్నారు. వక్స్ బోర్డ్ కు చెందిన స్థలాల్లో షాపింగ్ మాల్స్,కాంప్లెక్స్ లు నిర్మించి ముస్లిం మైనార్టీలకు లీజుకు ఇవ్వాలన్నారు.ప్రత్యేక ముస్లిం మైనార్టీ కార్పొరేషన్లను పునరుద్ధరించాలని ,పేద ముస్లిం లకు రుణ సదుపాయం కల్పించాలని అన్నారు.దేశ,విదేశీ చదువుల కోసం ఆర్థిక సహాయంతో పాటు స్కాలర్ షిప్స్ ఇవ్వాలన్నారు. షాదీ ముబారక్,పండుగ తొఫా పథకాలు అందించాలన్నారు.ఉర్దూ యూనివర్సిటీ లకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు.ప్రతి జిల్లాలో వ వ క్స్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.కర్నూల్ లో శిధిలావస్థలో వున్న యునాని కాలేజీ అభివృద్ధికి నిధులు కేటాయించి భవనాలు నిర్మించాలని అన్నారు.అన్యాక్రాంతమైన వక్స్ భూములు గుర్తించడానికి గ్రూప్ వన్ స్థాయి అధికారిని నియమించి జుడిషియల్ అధికారాలు కల్పించాలని కోరారు.రాజకీయ పార్టీలు ఎంపి,ఎమ్మెల్యే సీట్ల కేటాయింపులో ప్రాధాన్యత కల్పించాలని పేర్కొన్నారు.అధికార పార్టీలు ముస్లిం మైనార్టీ వర్గాలకు చెందిన నేతలకు ప్రభుత్వంలో ప్రాధాన్యత కల్గిన మంత్రిత్వ శాఖలు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



# గోస్పాడులో భారతీయ జనతా పార్టీ కార్యాలయం ప్రారంభం



**నంద్యాల, మార్చి 06(పీపుల్స్ మోటివేషన్):**
భారతీయ జనతా పార్టీ గోస్పాడు మండల కార్యాలయంను నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్.అభిరుచి మధు మరియు మండల అధ్యక్షులు మధు గోపాల్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అభిరుచి మధు మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామ గ్రామం కు బీజేపీ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గడప గడపకు తీసుకెళ్లి బీజేపీ పార్టీ ని గెలిపించుకునే విధంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అభిరుచి మధు వైసీపీ నాయకులకు సవాల్ లు విసిరారు అభివృద్ధి మేము చేసాం అని సంకలు గుద్దు కుంటున్నారు అని ఎలా అభివృద్ధి చేశారో నిధులు ఎక్కడివి అనేది బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తాడి.రామకృష్ణ రెడ్డి, నంద్యాల పట్టణ అధ్యక్షులు కశెట్టి చంద్ర, మహిళా మోర్చా నాయకురాలు బత్తిని స్వాతి, రూరల్ మండల అధ్యక్షులు గురుబ్రహ్మం, మండల నాయకులు నక్క నగేష్, బీజేపీ నాయకులు లక్ష్మి రెడ్డి, ఉపేంద్ర రెడ్డి, గాండ్ల ఈశ్వర్, మోహన్ రెడ్డి, బాలముని, అరుణ, రేష్మ, శ్రీవాని, నాయుడు, సంతోష్, రమణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, మణి, వెంకటేశ్వర్లు, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 8న మహాశివరాత్రి వేడుకలు

**ఆలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి**

**నంద్యాల/రుద్రవరం, మార్చి 06 (పీపుల్స్ మోటివేషన్):**
నంద్యాల జిల్లా రుద్రవరం మండలం కొండమాయపల్లి గ్రామ పంచాయతీ వెలగలపల్లి గ్రామ పొలిమేరలో వెలిసినటువంటి శ్రీ లక్ష్మీ గోదాదేవి సమేత వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం మరియు శ్రీ మహా త్రిపుర సుందరి సమేత మానస సరోవర లింగేశ్వర స్వామి దేవస్థానలలో ఈనెల 8వ తేదీన మహాశివరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సింగతల మధుసూదనరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ,స్వస్తిశ్రీ శోభకృత నామ సంవత్సర మాఘమాస బహుళ చతుర్దశిలు అనగా 8 3 2024 శుక్రవారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఉదయం 6 గంటల నుండి శ్రీ మానస లింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమం జరుపబడును అనంతరం రాత్రి పది గంటల నుండి స్వామివారికి లింగోద్భవ సందర్భంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకం జరుగును అనంతరం రాత్రి 11:30 నుండి శ్రీ మహా త్రిపుర సుందరి సమేత మానస లింగేశ్వర స్వామికి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడును కావున భక్తాదులందరూ పై కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులు అవుతారని కోరుచున్నాము గమనిక 1-కళ్యాణం నందు కూర్చొను దంపతులు కమిటీ వారిని సంప్రదించి పేరు నమోదు చేసుకోవలెను అలాగే కళ్యాణం నందు కూర్చొని దంపతులు సాంప్రదాయ దుస్తులు ధరించవలెను 2-రాత్రి 7:30 గంటల నుండి తాళాల భజన కార్యక్రమం కలదు 3 -9 3 2024 వ తేదీ శనివారం ఉదయం 10 గంటలనుండి రథోత్సవ కార్యక్రమం కలదు 4 - శుక్రవారం ఉదయం ప్రసాదం అల్పాహారం మరియు సాయంత్రం అల్పాహారం మరియు శనివారం ఉదయం అల్పాహారం ప్రసాదం కలవు కావున భక్తులందరూ పాల్గొనవలసిందిగా కోరారు.

TITLE CODE: APTEL16281
తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ
గురువారం 07 | మార్చి | 2024
Peoples Motivation News
ఆంధ్రప్రదేశ్ న్యూస్
ANDHRA PRADESH NEWS


# టైలర్ల సంక్షేమ, అభివృద్ధికి తనవంతు కృషి చేస్తాను : ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి





**నంద్యాల, మార్చి 06(పీపుల్స్ మోటివేషన్):**
వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత చేపట్టిన అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా అర్హులైన టైలర్లకు నేరుగా వారి ఖాతాల్లో ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా నంద్యాల లోని టైలర్ ల యొక్క సంక్షేమ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవి రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం నంద్యాల పట్టణం మున్సిపల్ హై స్కూల్ సమీపంలోని గుర్రాల పేటలో ది నంద్యాల జిల్లా మగ్గం వర్క్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా టైలర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి, స్థానిక కౌన్సిలర్ తమీమ్, కోఆప్షన్ సభ్యులు సలాముల్లా, మహమ్మద్ రఫీ, టైలర్స్ అసోసియేషన్ నాయకులు హాజరయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం చేతివృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించి వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించేందుకు వివిధ సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా టైలర్స్ యొక్క సంక్షేమ అభివృద్ధికి ఆర్థికంగా చేయూత అందిచడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం అందిస్తున్న అనేక పథకాలలో ప్రధానంగా ఇల్లులేని అర్హులైన పేదలకు ప్రతి ఒక్కరికి ఇంటిని ఇంటి స్థలాలను కేటాయించే ఏర్పాట్లను చేపడుతామని హామీ ఇచ్చారు. నంద్యాలలో 5వేల పైగా ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాల్సి ఉండగా ఇప్పటికి 3600 పైచిలుకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా 2వేల మందికి పైగా పంపిణీ చేయాలని, పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాలపై టిడిపి నాయకులు కోర్టులకు వెళ్లి అడ్డుకోవడం జరిగిందని, ఇది ఎంతో దుర్మార్గమైన చర్యలన్నారు. ఇటువంటి వారిని రానున్న ఎన్నికల్లో ప్రజలు గుర్తుపెట్టుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల అధికారంలో ఉన్నా కూడ ప్రజలకు అందించిన పథకాలు ఏ ఒక్కటి గుర్తు ఉండేవి చేయలేదని పేర్కొన్నారు. అదే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో అమ్మ ఒడి , జగనన్న విద్యా దీవన, జగనన్న వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, వైఎస్సార్ ఆసరా, రైతు భరోసా, ఈ బీసీ నేస్తం, కాపు నేస్తం, కళ్యాణమస్తు షాది తోఫా, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు గుర్తుకు వస్తాయన్నారు. అలాగే నాడు నేడు ద్వారా అనేక పాఠశాలలను అభివృద్ధి చేశామని వాటి రూపురేఖలను మార్చేశామన్నారు. నంద్యాల పట్టణం లోని మున్సిపల్ హై స్కూల్ ను కోటి రూపాయలకు పైగా వెచ్చించి విద్యార్థులకు అవసరమైన అన్ని తరగతి గదులను, సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. పేద పిల్లలు ఇంగ్లీష్ విద్యను అభ్యసించి ఉన్నత చదువులను చదివి మంచి ఉద్యోగాలను సాధించాలని జగన్మోహన్ రెడ్డి సత్సంకల్పంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ విద్యను ప్రవేశ పెట్టడం జరిగిందని, అయితే టిడిపి నాయకులు, జనసేన పవన్ కళ్యాణ్ దుర్మార్గపు ఆలోచనలతో వ్యతిరేకించడం జరిగిందన్నారు. ఉన్నత ఉద్యోగాలను సాధించాలంటే ఇంగ్లీషులో ప్రావీణ్యం ఉండాలని ఇంటర్వ్యూలలో కాంపిటీటివ్ పరీక్షలలో ఆంగ్ల మాధ్యమంలో ప్రతిభను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. కేవలం తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించడమే వారి యొక్క బాధ్యత అన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని అత్యధిక మెజార్టీతో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

# అహోబిళం బ్రహ్మోత్సవాలకు రావాలని వరంగల్ రేంజ్ ఐజికి ఆహ్వానం

**స్వయంగా వెళ్లి కలిసి ఆహ్వానించిన శెట్టి విజయ్ కుమార్ వారి బృందం**



**ఆళ్లగడ్డ, మార్చి 06 (పీపుల్స్ మోటివేషన్):**
హైదరాబాదులోని డీజీపీ కార్యాలయంలో వరంగల్ రేంజ్ ఐజి ఆవుల వెంకట రంగనాథ్ మరియు ఆయన సోదరుడు ఆవుల రంగబాబు లను బుధవారం అహోబిల కాపు బలిజ నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్, రాయల్ కాప్స్ గౌరవ సలహాదారుడు గూడూరు సంజీవ రాయుడు, రాయల్ కాప్స్ ఆంధ్ర తెలంగాణ యువ పొలిటికల్ ప్రెసిడెంట్ అంగం శివ రాయల్(జర్నలిస్ట్), రంగారెడ్డి జిల్లా ఎం కె జె ఎఫ్ కన్వీనర్ గంట విజయ్ కుమార్, సాలువలతో సన్మానించి పూల బక్కేలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అహోబిళం లక్ష్మి నరసింహ స్వామీ బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఇందుకు ఐజి తప్పకుండా వస్తానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారం అందిస్తానని అన్నారు.

## యాసంగిలో పెరగనున్న వరి దిగుబడి

**నిజామాబాద్, మార్చి6(పీపుల్స్ మోటివేషన్) :**
ప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటిస్తున్నప్పటికీ కొనుగోలు కేంద్రాలపై చివరిదాక దోబూచులాడుతుండడం అన్నదాతకు శాపమవుతోంది. ఈ సారి కూడా రైతులు వ్యవసాయశాఖ నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఆయా పంటలను సాగుచేశారు.అన్ని ప్రాజెక్టుల్లో సాగునీటి నిల్వలు పుష్కలంగా ఉండడం, భూగర్భ జలాల లభ్యత కూడా ఆశించిన మేరకు ఉండడంతో రైతులు యాసంగి పంటలపై పెద్దఎత్తున ఆశలు పెట్టుకొని సాగుకు ఉపక్రమించారు. ప్రభుత్వం ఇప్పటి వరకు వరి కొనుగోలు కేంద్రాలపై స్పష్టమైన విధి విధానాలను, మార్గదర్శకాలను జారీ చేయకపోవడం వరి రైతును తీవ్రనిరాశకు గురిచేస్తోంది. పంట దిగుబడి వచ్చే సమయానికి మరింత గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. పంటలను కొనుగోలు చేసే వ్యవహారంపై ప్రభుత్వం కొన్ని నిబంధనలను పకడ్బందీగా అమలు చేయతలపెట్టింది. ఉమ్మడి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లపై స్పష్టత కానరావడం లేదు. గతంలో లాగా ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఉండకపోవచ్చని అంటున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపైనే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఉంటుందని అంటున్నారు. ప్రస్తుతం యాసంగి సీజన్లో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పౌర సరఫరాల శాఖ సన్నాహాలు ప్రారంభించింది. జిల్లా వారిగా ధాన్యం దిగుబడి, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలపై సమాచారం సేకరించాలని ఆదేశించింది. యాక్షన్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి పంపించారు. యాసంగి దిగుబడి అధికంగా వస్తుందనే ఆశతో రైతులు ఎదురు చూస్తున్నారు. క్రమంలో కొనుగోలు కేంద్రాలపై ప్రభుత్వ ప్రకటనలు అయోమయానికి గురి చేశాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వేల ఎకరాల్లో ఈ సారి వరిపంటను రైతులు సాగుచేశారు. భారీ పంటల దిగుబడి లక్ష్యాన్ని నిర్దారించారు. అయితే వరిపంట ఆశాజనకంగా కనిపిస్తుండడంతో రైతులు ఈ సారి తమ కరువు తీరిపోతుందని ఆనందపడుతున్నారు.ఇదిలా ఉండగా ప్రతియేజిల్లాలో ఖరీఫ్, రబీసీజన్లలో ఎక్కువగా రైతులు వరిపంటనే సాగుచేస్తుంటారు. అధికారులు పంట మార్పిడి చేయాలని సూచించినప్పటికీ సంప్రదాయంగా వస్తున్న వరి సాగుకే వారు మొగ్గు చూపుతున్నారు. దీంతో ఖరీఫ్, రబీసీజన్లలో వరి దిగుబడులు పెద్దమొత్తంలో వస్తున్నందున కొనుగోలు ప్రక్రియకు అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయి. అయితే ఇప్పటి వరకు సర్కారు కొనుగోలు కేంద్రాల విషయంలో క్లారిటీ ఇవ్వలేదు. మద్దతుధర ప్రకటించినప్పటికీ కొనుగోలు కేంద్రాలపై స్పష్టత లేకపోవడంతో అన్నదాతలు అయోమయానికి లోనవుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో కందులు, శనగపంట కొనుగోళ్ల విషయమై అధికారుల ప్రకటనలు రైతుల్లో ఆశలు నింపుతున్నాయి. అయితే మద్దతు ధర కన్నా ప్రైవేటు వ్యాపారులు చెల్లించే ధర ఎక్కువగా ఉండడంతో రైతులు ఎటువైపు మొగ్గు చూపాలో తేల్చుకోలేని పరిస్థితి ఎదురుకావచ్చంటున్నారు.

## రైతులకు పంట నష్టపరిహారం



**కర్నూలు/వెల్దుర్తి, మార్చి 06 (పీపుల్స్ మోటివేషన్):**
మండలంలో గత ఖరీఫ్ లో రైతులు సాగు చేసి వర్షాభావ పరిస్థితులవల్ల నష్టపోయిన ప్రత్తి, వేరుశనగ, కంది, ఆముదము, మొక్కజొన్న, కొర్ర, సజ్జ, ప్రొద్దుతిరుగుడు మరియు ఉద్యనవన పంటలు,పచ్చి మిరప, ఉల్లి, మరియు టమాటో పంటలకు నష్టపరిహారం క్రింద వెల్దుర్తి మండలము లోని రైతులు18,096 మంది రైతులు ఉండగా 3,0878 ఎకరాలకు గాను 15 కోట్ల 36 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు వ్యవసాయ శాఖ అధికారి అక్బర్ భాష తెలిపారు. మంజూరైన పంట నష్ట పరిహారం సొమ్మును గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి బుధవారం రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు.మండల పరిధిలోని రామళ్ళకోట గ్రామములో రైతు భరోసా కేంద్రం నందు లైవ్ టెలికాస్ట్ రైతులతో వీక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిర్మలమ్మ ,శ్రీ సాంబశివుడు , రైతు భరోసా కేంద్రం ఇంచార్జ్ మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలి

**ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు**




**సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థిని, విద్యార్థులు**

**నంద్యాల/ రుద్రవరం, మార్చి 06 (పీపుల్స్ మోటివేషన్):**
ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించే పబ్లిక్ పరీక్షల్లో పదవ తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి ఉత్తీర్ణతను సాధించాలని ప్రధానోపాధ్యాయుడు సుబ్బారాయుడు తెలిపారు. బుధవారం రుద్రవరంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు మరియు 10,వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను చక్కగా విని ఏకాగ్రతతో చదువుకొని పరీక్షలు రాయడం వల్ల మంచి మార్కులు సాధిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం అన్ని వసతులను ఏర్పాటు చేసి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తున్నారన్నారు. అందువల్ల విద్యార్థులు చెడు అలవాట్లకు, వ్యసనాలకు దూరంగా ఉంటూ పరీక్షల సమయంలో బాగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు బోధన చేసిన ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలన్నారు. పాఠశాలలో 106 మంది విద్యార్థులు,10 వ తరగతి పరీక్షలు వ్రాయనున్నారు అని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయుడు దస్తగిరి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మేనిఫెస్టో కసరత్తులో కాంగ్రెస్

**న్యూఢిల్లీ, మార్చి6(పీపుల్స్ మోటివేషన్) :**
లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ మేనిఫెస్టో సిద్ధం చేస్తోంది. ఓటర్లను ఆకట్టుకునేందుకు భారీ హామీలు అందులో చేర్చినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ముఖ్యంగా యువత, రైతుని దృష్టిలో పెట్టుకుని దీన్ని రూపొందించినట్టు సమాచారం. ప్రస్తుతం రాహుల్ గాంధీ నేతృత్వంలో మధ్యప్రదేశ్‌లో భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగుతోంది. అక్కడే ఈ మేనిఫెస్టోని విడుదల చేసేందుకు అవకాశాలున్నాయి. 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, కనీస మద్దతు ధరపై చట్టం చేయడం, మహిళా రిజర్వేషన్‌లు, ముస్లింల ఆర్థిక స్థితిగతులను అంచనా వేసే సచార్ కమిటీ ఏర్పాటు లాంటి హామీలు ఇందులో ఉన్నట్టు తెలుస్తోంది. వీటితో పాటు ఎగ్జామ్స్‌లో పేపర్ లీక్ చేసే వాళ్లపై కఠిన చర్యలు తీసుకునేలా కొత్త నిబంధనలు తీసుకురానున్నట్టు సమాచారం. మధ్యప్రదేశ్‌లోని బదనావర్ ర్యాలీలో రాహుల్ గాంధీ ఈ ఎన్నికల హామీలను వెల్లడిరచే అవకాశముంది. రాహుల్‌తో పాటు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా ఉంటారని సమాచారం. ప్రస్తుతం ఈ మేనిఫెస్టోని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇంకా ఆమోదించాల్సి ఉంది. ఒక్కసారి ఆమోద ముద్ర పడగానే అధికారికంగా విడుదల చేస్తారు. ఇందులో కీలకంగా 5 అంశాలపై కాంగ్రెస్ ఫోకస్ చేసింది. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇదే హామీ ఇచ్చే అవకాశాలున్నాయి.

TITLE CODE: APTEL16281 తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ



## ధూంధాం ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం'. సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలలో నటిస్తోన్న ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రానికి దర్శకుడు సాయి కిశోర్ మచ్చ. గోపీ మోహన్ స్టోరీ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉన్న ఈ సినిమాను.. ఈ సమ్మర్‌కు రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మూవీ టీమ్ చిత్ర ఆన్ లొకేషన్‌లో రిలీజ్ చేశారు. ఈ 'ధూం ధాం' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను గమనిస్తే.. పెళ్లి బారాత్‌లో హీరోహీరోయిన్లు హ్యాపీగా డ్యాన్స్ చేస్తున్న స్టిల్‌ను ఫస్ట్ లుక్ పోస్టర్‌గా మేకర్స్ విడుదల చేశారు. కలర్ ఫుల్‌గా ఉన్న ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. ఓ మంచి లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా.. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు గా మేకర్స్ తెలిపారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తామని ఈ సందర్భంగా మేకర్స్ తెలియజేశారు.



## 13వ పెళ్లి వేడుకల్లో అల్లు అర్జున్

**భార్య స్నేహ వల్లనే నా ఎదుగుదల అంటూ ఎమోషన్**

అల్లు అర్జున్, స్నేహారెడ్డిల 13వ పెళ్లి రోజు సందర్భంగా ఈ జంటకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. బుధవారం ఈ జంట హ్యాపీ మ్యారేజ్ డేను సెలబ్రేట్ చేసుకుంది. పెళ్లిరోజును పురస్కరించుకుని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా సోషల్ మీడియా వేదికగా 'నేను ఇంత గొప్పగా మారడానికి నీతో బంధమే కారణం' అని ఎమోషనల్‌గా ఓ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. అంతేకాదు, ఈ పోస్ట్‌తో పాటు ఆయన షేర్ చేసిన ఫొటోలు కూడా టాక్ ఆఫ్ ద సోషల్ మీడియాగా మారాయి. అల్లు అర్జున్, అల్లు స్నేహారెడ్డిల వివాహం 2011లో జరుగగా.. వారికి అల్లు అయాన్, అల్లు అర్హ అనే ఇద్దరు సంతానం ఉన్నారు. అల్లు అర్జున్ హీరోగా 'గంగోత్రి' సినిమాతో పరిచయమై.. అంచెలంచెలుగా ఎదుగుతూ.. ఈ మధ్య వచ్చిన 'పుష్ప' సినిమాతో గ్లోబల్ స్థాయిలో గుర్తింపును సొంతం చేసుకున్నారు. 'పుష్ప' సినిమాలోని ఆయన నటనకు ప్రపంచమే నీరాజనాలు పలికింది. ఫలితంగా టాలీవుడ్‌కి ఇప్పటి వరకు రాని, లేని నేషనల్ బెస్ట్ యాక్టర్ అవార్డ్‌ను అల్లు అర్జున్ సాధించిపెట్టారు. అయితే ఈ కీర్తి ప్రతిష్టలకు కారణం తన భార్య స్నేహారెడ్డితో ఉన్న బంధమే కారణమంటూ అల్లు అర్జున్ తన తాజా పోస్ట్‌లో చెప్పుకొచ్చారు. 'హ్యాపీ యానివర్సరీ క్యూటీ.. మన పెళ్లి జరిగి 13 సంవత్సరాలు పూర్తయ్యాయి. నా ఈ అభివృద్ధికి నీతో ఈ బంధమే కారణం. నీ ప్రశాంతతతో నాకు బోలెడంత శక్తిని ఇచ్చావ్.. ఇలాంటి వార్షికోత్సవాలు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాను..' అంటూ తన భార్యతో కలిసి దిగిన ఫొటోని, అలాగే తన పెళ్లి నాటి మరో ఫొటోని అల్లు అర్జున్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. అల్లు అర్జున్ చేసిన ఈ పోస్ట్‌ను తన ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేస్తూ.. అల్లు స్నేహారెడ్డి ఓ లవ్ సింబల్‌ని పోస్ట్ చేశారు. ఈ ఫొటోలనే మళ్లీ పోస్ట్ చేస్తూ.. 'హ్యాపీ యానివర్సరీ' అంటూ ఫ్యాన్స్, నెటిజన్లు ఈ క్యూట్ కపుల్‌కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



## దేవర నుంచి జాన్వీ పోస్టర్ విడుదల

యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం నటిస్తోన్న భారీ ప్రాజెక్ట్ 'దేవర'. ఈ సినిమాతో ఎన్టీఆర్ మరోసారి మాస్ అవతార్‌లో తన సత్తా చాటడానికి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కీలక పాత్రలో అలరించబోతున్నారు. డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కించబోతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది. అందులో తొలి భాగం 'దేవర పార్ట్ 1' ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న విడుదల కాబోతున్నట్లుగా ఇటీవలే మేకర్స్ ప్రకటించారు. బుధవారం జాన్వీ కపూర్ బర్త్‌డే స్పెషల్‌గా ఈ సినిమా నుండి ఆమె న్యూ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. 'దేవర' సినిమాలో జాన్వీ కపూర్ పేరు 'తంగం'. ఆమె పేరుతో పాటు నిండైన చీరు కట్టులో ఉన్న ఆమె లుక్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. బ్యూటీఫుల్ బ్యూటీ అంటూ అందరూ ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. దసరా స్పెషల్‌గా 'దేవర పార్ట్ 1' చిత్రం అక్టోబర్ 10న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. వాస్తవానికి ఈ సినిమాను ఏప్రిల్‌లోనే విడుదల చేయాలని ముందుగా మేకర్స్ డేట్ అనౌన్స్ చేశారు. కానీ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల ఆలస్యం కారణంగా అక్టోబర్‌కి వాయిదా వేశారు. కాగా.. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన ప్రమోషనల్ కంటెంట్.. సినిమాపై ఓ రేంజ్‌లో అంచనాలను పెంచేసింది. 'దేవర' గ్లింప్స్ ఏ రేంజ్‌లో ట్రెండ్ అయిందో.. సోషల్ మీడియాలో ఎలాంటి రికార్డులను క్రియేట్ చేసిందో తెలిసిన విషయమే. అలాగే రీసెంట్‌గా రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తూ విడుదల చేసిన పోస్టర్ కూడా వైరలైంది. ఇప్పుడు జాన్వీ పోస్టర్‌తో మరోసారి 'దేవర' టాప్‌లో ట్రెండ్ అవుతోంది. ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, టామ్ ్న చాకో, నరైన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్స్‌పై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుద్ సంగీత సారథ్యం వహిస్తుండగా శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, రత్నవేలు సినిమాటోగ్రాఫర్‌గా, సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్నారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com